



రైతు వెంకటేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల

పండించిన రైతులకు గిట్టుబాటు ధర, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఏర్పాటు చేసిన రైతు బజార్లు అధ్వానంగా తయారయ్యాయి. నాసిరకం కూరగాయలు తెచ్చి విక్రయిస్తూ, పట్టికలో నిర్ణయించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తూ, తూకాల్లో మోసాలకు పాల్పడుతూ వినియోగదారులను బేజారెత్తిస్తున్నాయి. అసలైన రైతుల కన్నా దళారులు, నకిలీ రైతులతో నిండిపోయాయి. రైతు బజార్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడటంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.



మచిలీపట్నం రైతు బజార్

రైతు బేజారు

జిల్లాలోని రైతు బజార్లలో ఇష్టారాజ్యం

- నాసిరకం కూరగాయలు తెచ్చి యథేచ్ఛగా విక్రయాలు
- పట్టికలోని ధరల కంటే అధికంగా కొనుగోలుదారుల నుంచి వసూలు
- రైతుల కన్నా దళారులవే ఎక్కువ సంఖ్యలో దుకాణాలు
- తూకాల్లో భారీగా తేడాలు
- దుకాణాల్లో నకిలీ రైతుల హడావిడి
- పట్టించుకోని ఎస్టేట్, తూనికలు, కొలతలశాఖ అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వినియోగదారులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలోని రైతు బజార్లలో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు ఇది తమ పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రైతుల ముసుగులో ఏళ్లతరబడి తిష్టవేసి సిండికేట్‌లుగా మారిన కొందరు వ్యాపారులే కూరగాయల ధరలను నిర్ణయించి విక్రయాలు జరుపుతున్నారు. వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను సరైన ధరలకు విక్రయించేలా చూడాల్సిన రైతుబజార్ ఎస్టేట్ అధికారులు మిన్నకుండిపోతున్నారు. జేసీతో పాటు ఆర్డీవోలు, తహసీల్దార్‌లు, రైతు బజార్లలో వినియోగదారుల కమిటీ సభ్యులు, మార్కెటింగ్ విభాగం అధికారులు ఎవ్వరూ నెలల తరబడి అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో రైతుబజార్లలో నకిలీ రైతుల ముసుగులో ఉన్న కొందరు వ్యాపారులు నిర్ణయించిన ధరలనే అమలు చేస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అపరిశుభ్ర వాతావరణంలో అమ్మకాలు

జిల్లాలో మోపిదేవి, అవనిగడ్డ, చల్లపల్లి, ఘంటసాల, తోట్లవల్లూరు, కంకిపాడు, ఉయ్యూరు, పెనమలూరు తదితర మండలాల్లో కూరగాయల తోటలలో పండించే నాణ్యమైన కూరగాయలను కార్పొరేట్ స్థాయి వ్యాపార సంస్థలకు విక్రయించేస్తున్నారు. నాసిరకం కూరగాయలను మాత్రం రైతుబజార్లకు తరలించి విక్రయాలు జరుపుతున్నారు. అపరిశుభ్ర వాతావరణంలో ఉన్న రైతుబజార్లలో నాసిరకం కూరగాయలను కొనుగోలు చేసి అనారోగ్యం పాలవ్వాల్సి వస్తోందని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు బజార్లలో ఏం జరుగుతోంది, ఎలాంటి కూరగాయలు విక్రస్తున్నారనే అంశంపై ఇటీవల కాలంలో అధికారులు సమావేశాలు నిర్వహించి ఎస్టేట్ అధికారులకు తగు సూచనలు ఇచ్చిన దాఖలాలు లేవు. తహసీల్దార్‌లు తమను ప్రసన్నం చేసుకున్న వారిని రైతులుగా, కౌలు రైతులుగా చూపి రైతు బజార్లలో కూరగాయలు విక్రయించేందుకు అనుమతులు ఇచ్చేస్తున్నారు. అనుమతులు తీసుకున్న వారు ఒకరైతే కూరగాయలు విక్రయించే వారు మరొకరు ఉండటం సర్వసాధారణమైంది. ఉల్లి, టమాటాల ధరలు పెరిగినపుడు మాత్రం తక్కువ ధరలకే వీటిని రైతుబజార్లలో విక్రయిస్తున్నట్లుగా అధికారులు ప్రకటనలు జారీ చేసి, తమ పని అయిపోయిందన్నట్లుగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతు బజార్లను నెలకోసారైనా ఆకస్మికంగా తనిఖీ చేసి వాస్తవాలు తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

నాసిరకం కూరగాయల విక్రయం

రైతు బజార్‌ల పక్కనే ఉన్న బహిరంగ మార్కెట్‌లో నాణ్యమైన కూరగాయలు లభిస్తుంటే ఇక్కడ మాత్రం అత్యంత నాసిరకం కూరగాయలను విక్రయిస్తున్నారు. వంకాయలు, బెండకాయలు, బంగాళ దుంపలు తదితర కూరగాయలు కొనుగోలు చేస్తే అందులో సగం పాడైనవే ఉంటున్నాయి. మచిలీపట్నంలో రెండు, ఉయ్యూరు. చల్లపల్లి, పెడన, కూచిపూడి, పామర్రు, గన్నవరం, కంకిపాడు, గుడివాడలో ఒక్కోటి చొప్పున రైతు బజార్లు ఉన్నాయి. ఎస్టేట్ అధికారులు వీటిని పర్యవేక్షించాల్సి ఉంది. తెల్లవారు జాము ఐదు గంటల నుంచే కూరగాయల విక్రయాలు ప్రారంభమవుతాయి. ఎస్టేట్ అధికారులు విధుల్లోకి వచ్చేలోపే రైతుల ముసుగులో ఉన్న దళారులు కూరగాయల ధరలు నిర్ణయించేసి విక్రయాలు జరిపేస్తారు. ధరల పట్టికల్లో ఉదయం ఏడు, ఎనిమిది గంటలకు వివిధ రకాల కూరగాయల ధరలను సూచిస్తూ బోర్డులపై రాసే సమయానికి సగం వ్యాపారం పూర్తవుతోంది.

కళ్లు మూసుకున్న తూనికలు, కొలతలశాఖ

జిల్లాలో తూనికలు, కొలతలశాఖ అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతు బజార్లతోపాటు బహిరంగ మార్కెట్‌లోనూ తూకంలో పలు మోసాలు జరుగుతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఏదైనా ఒక దుకాణానికి వెళ్లి శాంపిళ్లను సేకరించడం, అనంతరం సంబంధిత వ్యాపారులను తమ కార్యాలయానికి వచ్చి మాట్లాడుకోవాలని చెప్పడం ఆనవాయితీగా మారిందనే ఆరోపణలు వస్తున్నాయి.

మంత్రి చొరవతో సమస్యకు పరిష్కారం

- సోషల్ మీడియాలో అన్నదాత సమస్య
- స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్.. రైతుకు ఫోన్
- మంత్రి ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం
- ధాన్యం కొనుగోలు, తరలింపునకు లారీ ఏర్పాటుకు హామీ

కూచిపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోవటానికి సవాలక్ష ఆంక్షలు, గిట్టుబాటు ధర లేకపోవటం, రైతు సేవా కేంద్రాల్లో రైతులకు ఆశించిన స్థాయిలో ఆదరణ కొరవడటంతో దిక్కుతోచని స్థితితో రైతులు ఆగచాట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓ రైతు తాను పడుతున్న కష్టాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. తెలిసిన వారి ద్వారా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై స్పందించిన మంత్రి రైతుకు స్వయంగా ఫోన్ చేసి తన ఇబ్బందులను అడిగి తెలుసుకుని అధికారులను అప్రమత్తం చేయటంతో సమస్య పరిష్కారమైంది. ఈ ఘటన కృష్ణాజిల్లా మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. భట్లపెనుమర్రు గ్రామానికి చెందిన చలసాని వెంకటేశ్వరరావు గ్రామంలో 14 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. బుధవారం ఏడు ఎకరాల్లో పంట నూర్పిడి చేపట్టి గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో సంచుల కోసం వెళ్లారు. సంచులు 500 మాత్రమే ఉన్నాయి, లోడు రావాల్సి ఉంది, లారీలు కూడా సమయానికి రావటం లేదు, లారీ కిరాయి కూడా మీరే పెట్టుకోవాలి, ధాన్యం డబ్బుతోపాటు కిరాయి కూడా ఇస్తామని రైతు సేవా కేంద్రం సిబ్బంది చెప్పారు. చేసేది లేక స్థానిక బేరగాడి వద్దకు వెళ్లగా, ధర రూ.1400 అడుగుతున్నారని తెలపటంతో దిగాలు చెందిన రైతు ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారానూ, తెలిసిన వ్యక్తి ద్వారా మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి గురువారం రైతుతో నేరుగా మాట్లాడి అధికారులకు సూచనలు ఇవ్వటంతో అధికార మిగతా 6లో..

మన విప్లవతారలు

- ఉమ్మడి కృష్ణా నుంచి విప్లవ ఉద్యమంలోకి ఉపాధ్యాయుల అడుగులు
- బెజవాడ వేదికగా కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులు



8



సభలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్, చిత్రంలో మంత్రి సారథి

రాష్ట్రాన్ని సువర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం

- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్
- మోపిదేవి వార్పులో టీడీపీ వనసమారాధన
- తరలివచ్చిన మంత్రులు, పార్టీ నేతలు

8

వృద్ధులపై పిల్లలు దృష్టి సారించడం గురుతర బాధ్యత

- జిల్లా జడ్జి గోపీ

30 ఏళ్లుగా షాక్‌లో..

- పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ నిర్వాకానికి రైతుల బలి
- నున్న-జక్కంపూడిలో అవసరం లేకపోయినా డబుల్ సర్క్యూటెడ్ లైన్
- విద్యుత్ సరఫరా మాత్రం సింగిల్ లైన్‌లోనే..
- అవసరం లేకుండా లైన్ ఎందుకు వేశారో తెలియని పరిస్థితి
- భూములు కోల్పోయిన రైతులు.. నష్టపరిహారమూ నిల్
- ధరలు తగ్గి, నిర్మాణాలకు అనుమతులు లేక రైతుల అవస్థలు



అవసరం లేకపోయినా భూములు తీసుకుని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ నున్న రైతుల భవితవ్యంపై పెద్ద బండ వేసింది. అనవసరపు డబుల్ లైన్ కారణంగా 30 ఏళ్లుగా ఇక్కడి రైతులకు తీరని వేదనను మిగిల్చింది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : సింగిల్ సర్క్యూట్ (మూడు కండక్టర్లు) లైన్‌గా ఉన్న నున్న-ఖమ్మం 400 కేవీ ట్రాన్స్‌మిషన్ టవర్ లైన్‌ను నున్న పవర్‌గ్రిడ్ నుంచి జక్కంపూడి వరకు 12 కిలోమీటర్ల మేర అవసరం లేకుండా డబుల్ సర్క్యూట్ (ఆరు కండక్టర్లు) లైన్‌గా మార్చి రైతుల భూములు, స్థలాలను పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ప్రశ్నార్థకంగా మార్చింది. సింగిల్ సర్క్యూట్ అంటే టవర్‌కు ఒకవైపే లైన్లు వెళ్తాయి. బ్రిడ్జి టవర్లు అయితే రెండువైపులా వెళ్తాయి. ఎలా వేసినా టవర్‌కు రెండువైపులా కలిపి 26 మీటర్ల వెడల్పున మాత్రమే భూములు దాని పరిధిలోకి వస్తాయి.

అవసరం లేకున్నా..

జక్కంపూడి-ఖమ్మం వరకు సింగిల్ సర్క్యూట్ (మూడు కండక్టర్ల) లైన్ మాత్రమే వెళ్తుంది. ఇందులో నున్న నుంచి జక్కంపూడి వరకు మాత్రమే డబుల్ సర్క్యూట్ లైన్‌ను తీసుకొచ్చి అక్కడితో ఆపేశారు. జక్కంపూడి నుంచి ఖమ్మం వరకు బ్రిడ్జి టవర్ల మీదుగా సింగిల్ సర్క్యూట్ లైన్‌ను తీసుకెళ్తున్నారు. అయితే, నున్న నుంచి జక్కంపూడి వరకు డబుల్ సర్క్యూటెడ్ లైన్లు ఎందుకు వేయాల్సి వచ్చిందో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల నున్న నుంచి జక్కంపూడి వరకు 12 కిలోమీటర్ల మేర అభివృద్ధి ఆగిపోయింది. ఈ ప్రాంతంలో భూములు కలిగిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. మూడు దశాబ్దాల కిందట ఈ లైన్లు వేశారు. ఈ డబుల్ సర్క్యూటెడ్ లైన్ల కారణంగా టవర్ల పరిధిలోకి రెండువైపులా కలిపి 52 మీటర్ల మేర భూములు వచ్చాయి. సంబంధిత రైతులు ఎంతో నష్టపోవాల్సి వచ్చింది. డబుల్ సర్క్యూటెడ్ లైన్‌గా అభివృద్ధి చేయడం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? కమీషన్ల కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెడతారా? అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేయాలన్న డిమాండ్ వస్తోంది.

పరిహారం లేకుండానే డబుల్ సర్క్యూటెడ్ లైన్లు

నష్టపరిహారానికి సంబంధించి మూడు దశాబ్దాల కిందట ఎలాంటి నిబంధనలులేని మిగతా 6లో..

ఆ నలుగురు

- ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టు కీలక నేతల కథలు
- ప్రసాదంపాడులో పోలీసులు పట్టుకున్నాక బయటపడిన నిజాలు
- గెరిల్లా బెటాలియన్‌లో కీలక నేత భీమా వీరిలో ఒకడు
- ఇప్పటి వరకు 52 మంది పోలీసులను బలి తీసుకున్న రికార్డు
- పటమట పోలీసులకు చిక్కిన మావోయిస్టుల్లో అతడే కీలకం



పొడియా భీమా



మంగి డొక్కుపాడి



మడకం లక్మా



మడవి చిన్మయ్

పొడియా భీమా, మంగి డొక్కుపాడి, మడకం లక్మా, మడవి చిన్మయ్... విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో ఓ ఇంట్లో తలదాచుకున్న నలుగురు మావోయిస్టులను పటమట పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరి వివరాల గుట్టు లాగిన పోలీసులు.. భీమాను కీలక నేతగా గుర్తించారు. ఛత్తీస్‌గఢ్‌లో వారి చరిత్ర మొత్తం బయటకు తీశారు.

(ఆంధ్రజ్యోతి-విజయవాడ): ఛత్తీస్‌గఢ్‌లోని కుంటజిల్లా పాలమడుగు గ్రామానికి చెందిన పొడియా భీమా అలియాస్ రంగు... యవ్వనంలో మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడయ్యాడు. అడవుల వైపు ఒక్కో అడుగు వేశాడు. నెమ్మదిగా దళానికి దరిచేరాడు. పలు విధ్వంసకర ఘటనల్లో అతడు ఉపయోగించిన తెలివితేటలు అంచెలంచెలుగా పైకి తీసుకెళ్లాయి. మావోయిస్టుల అగ్రనేతలకు రక్షణగా ఉండే గెరిల్లా దళంలో కీలక వ్యక్తిగా ఎదిగాడు. వయస్సు 35 ఏళ్లు. సరిగ్గా 20 ఏళ్ల క్రితం మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడయ్యాడు. 2003వ సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరాడు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ గెరిల్లా బెటాలియన్ పార్టీ కమిటీకి అధ్యక్షుడి బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. దీంతోపాటు దక్షిణ బస్తర్ ఏరియా స్టేట్ కమిటీలో సభ్యుడిగా ఉన్నాడు.

20 ఏళ్లు.. 50 ప్రాణాలు

ఛత్తీస్‌గఢ్‌లోని సీతనగుంత, బిజ్జి, గుల్కొండ, కోటచెరువు, ఏటిగట్టు, సర్కిల్‌గూడ, మురలీడూ ప్రదేశాల్లో జరిగిన దాడుల్లో భీమా క్రియాశీలకంగా వ్యవహరించాడు. దండకారణ్యంలో కూంబింగ్‌కు వెళ్లిన భద్రత బలగాల్లో దాదాపు 30 మంది వరకు పోలీసులు ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. 2017లో గుర్కపూర్‌లో జరిగిన దాడిలో 22 మంది పోలీసులు చనిపోయారు. ఆ తర్వాత నుంచి అగ్రనేతలు భీమాకు కీలక బాధ్యతలు అప్పగించినట్టు తెలిసింది. ఈ దాడిలో అతడు బాంబు అమర్చిన ప్రదేశానికి దగ్గరగా ఉండటంతో ఆ పేలుడు ప్రభావం అతడిపై పడింది. ఈ ఘటనలో భీమా కుడికాలు కోల్పోయాడు. ఈ గాయం తర్వాత దళంలో అంతర్గత బాధ్యతలు చూసుకోవాలని అగ్రనేతలు సూచించారు. దీనికి అతడు అంగీకరించలేదని తెలిసింది. రెండో మిగతా 6లో..

దాడుల్లో కలిసి.. భార్యగా చేరి

కిష్టారం తాలుకా డోకుపాడు గ్రామానికి చెందిన మంగి డొక్కుపాడి ఏరియా కమిటీ సభ్యురాలు (ఏసీఎం). ఈమె కిష్టారం ఏరియా బాధ్యతలను చూసేది. భీమా పాల్గొన్న ప్రతి దాడిలోనూ అతడితో కలిసి అడుగులు వేసింది. తర్వాత భీమా జీవిత భాగస్వామిగా మారింది. దాడుల్లో ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయంతో ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న అగ్రనేతలు దళంలో పార్టీ పరంగా వివాహం చేశారు. గడిచిన ఏడాది ధర్మవరం, పుసుకుప్ప భద్రతా బలగాల క్యాంపులపై జరిగిన దాడుల్లో భార్యభర్తలిద్దరూ కలిసి పాల్గొన్నారు.

వెస్ట్ బైపాస్‌లో మరో లోపం

- బయటకు చొచ్చుకొచ్చిన జక్కంపూడి ఆర్వోబీ గోడలు
- పునర్నిర్మిస్తున్న కాంట్రాక్టు సంస్థ
- ఈ రోడ్డులో ఇలాంటి లోపం నాలుగోసారి
- ప్రారంభం కాకముందే నిర్లక్ష్యం బట్టబయలు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : పశ్చిమ బైపాస్‌కు మరో కష్టం వచ్చింది. జక్కంపూడి ఆర్వోబీని పునర్నిర్మించాల్సి వస్తోంది. ఆర్వోబీ సైడ్‌వాల్స్ ఉబికి బయటకు చొచ్చుకురావటంతో కాంట్రాక్టు సంస్థ మళ్లీ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. కొద్దినెలల కిందట ఈ ప్రమాదాన్ని గుర్తించిన కాంట్రాక్టు సంస్థ సైడ్ సిమెంట్ ప్లేట్లకు ఐరన్ రివిట్‌మెంట్స్ వేసింది. ఆ చర్యలు సత్ఫలితాలు ఇవ్వలేదు. అయినా ఆర్వోబీ సైడ్‌వాల్ బయటకు చొచ్చుకు వస్తుండటంతో పునర్నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించింది. దీంతో జక్కంపూడి నుంచి గొల్లపూడివైపు వెళ్లే మార్గంలో ఉన్న భాగాన్ని తొలగిస్తున్నారు. అప్రోచ్ వాల్ మధ్యలో నింపిన మట్టి, యాష్ తదితరాలను ఎక్స్‌కవేటర్ ద్వారా పెద్దపెద్ద లారీల్లోకి ఎత్తుతూ సమీప ప్రాంతంలో డంప్ చేస్తున్నారు. మట్టి, యాష్ పొడి పూర్తిగా తొలగించటంతో పాటు సమాంతరంగా సైడ్‌వాల్ కాంక్రీట్ ఫలకాలను కూడా తొలగిస్తారు. పూర్తిగా తొలగించాక మళ్లీ సైడ్‌వాల్ నిర్మాణం చేపడుతూ ఆర్వోబీని పునర్నిర్మిస్తారు.

నాల్గోసారి..

విజయవాడ పశ్చిమ బైపాస్‌లో వేసిన ఆర్వోబీలను పునర్నిర్మించడం ఇది నాల్గోది. ఇంతకుముందు గన్నవరం, బీబీగూడెం మధ్య ఆర్వోబీని ఇలాగే పునర్నిర్మించారు. పనుల్లో నిర్లక్ష్యం కారణంగా వెస్ట్ బైపాస్ ప్రారంభోత్సవం కాకుండానే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈ పనులను కాంట్రాక్టు సంస్థ సబ్ కాంట్రాక్టుకు ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే బైపాస్‌లో పలుచోట్ల పగుళ్లు రావటంతో పునర్నిర్మించారు. సరిగ్గా ఆరు నెలల కిందట మూడు ఆర్వోబీల గోడలు కూడా చొచ్చుకురావటంతో వాటిని పూర్తిగా తొలగించి పనులు చేపట్టారు. చిన్నఅవుటపల్లి దగ్గర ఎన్‌హెచ్-16కు అనుసంధానమయ్యే చోట కూడా ఇలాగే చేశారు. రోడ్డు పూర్తికాకుండానే ఇన్ని సమస్యలు వస్తుండటంతో స్థానికుల్లో ఆందోళన మిగతా 6లో..



ఆఫ్రికన్ నత్త.. అమ్మో జాగ్రత్త!

(ఆంధ్రజ్యోతి, జి.కొండూరు)

ఆఫ్రికన్ నత్తలు.. ఆ మాట వింటేనే అన్నదాతలు హడలిపోతున్నారు. అంత ఈజీగా అంతంకాని ఈ నత్తలు పంటచేలల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దండులా పంటలపై దండయాత్ర చేస్తున్నాయి. వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు, రైతుల అంచనాలను తల్లకిందులు చేస్తూ నత్తల దండు పశువులు మేసే పచ్చగడ్డినీ మిగల్చడంలేదు. నిన్న మొన్నటి వరకు వంగ, బొప్పాయి, పామాయిల్, ఇతర కూరగాయల పంటలపై కనిపించిన నత్తలు ఇప్పుడు పెద్ద సంఖ్యలో పచ్చని బీడుల్లో దర్శనమిస్తున్నాయి.

ఎన్టీఆర్ జిల్లా గడ్డమణుగు గ్రామంలో ఎన్.రాజ (రైతు) పశువులు మేపే బీడుకు నీళ్లు పెట్టాడు. దీంతో భూమిలో ఉన్న నత్తలు ఒక్కసారిగా నీరు కట్టే పైపులైన్ మీద దర్శనమిచ్చాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల సంఖ్యలో నత్తలు దర్శనం ఇవ్వడంతో రైతు ఖంగుతిన్నాడు. ఇలా అయితే పశువులకు మేత కూడా మిగిలే పరిస్థితి ఉండదని రైతులు వాపోతున్నారు.

- పచ్చ గడ్డినీ వదలని ఆఫ్రికన్ నత్తలు
- ఎండు పరక నుంచి కర్ర పుల్ల వరకు హాంఫట్
- పశువుల మేతకు పొంచివున్న ముప్పు
- ప్రమాదకరమైన నత్తలు.. తినేందుకు పనికిరావు
- ఈ నత్తల అంతం అంత ఈజీ కాదు
- నత్తల జీవనం.. నివారణపై సమగ్ర కథనం..

ఆఫ్రికన్ నత్తల అంతం అంత తేలిక కాదా..

ఆఫ్రికన్ నత్తలు (జెయింట్ ఆఫ్రికన్ స్నెయిల్) ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన 100 విదేశీ జాతులలో ఇది ఒకటి. ఈ నత్తలు 500 కంటే ఎక్కువ పంటలకు నష్టం కలిగించగలవు. పూర్వం 1800ల నుంచే ఈజాతి ఆఫ్రికా నుంచి ఇతర దేశాలకు వ్యాపించింది. భారత్‌లో ఇది 1847లో పశ్చిమ బెంగాల్‌లో కనిపించింది. 2003లో ఏపీలో అరకు ప్రాంత కాఫీ తోటల్లో గుర్తించబడింది. ఉద్యాన పంటల వాణిజ్యం ద్వారా ఇది ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందింది. 2022లో తూర్పు గోదావరి జిల్లాలో నర్సరీలో కూరగాయలకు ఎక్కువ నష్టం చేశాయి. 2025లో పార్వతీపురం మన్యం జిల్లాలోని గంగిరేగువలస గ్రామం కొమరాడ మండలంలో 100 ఎకరాల్లో వీటి ప్రభావం అధికంగా కనిపించింది. విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, పల్నాడు జిల్లాల్లో కూడా ఇవి పంటలకు నష్టం చేశాయి. ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లాలో నల్లజర్ల మండలం కోనసీమ జిల్లాలోను, ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలోను ఆఫ్రికన్ నత్తలు భారీ సంఖ్యలో కనిపిస్తున్నాయి.

జి.కొండూరు గడ్డమణుగు బీటిలో వాటర్ పైపుపై గుంపులుగా చేరిన ఆఫ్రికన్ నత్తలు, నత్తల దండు పడిన పచ్చని బీడు

ఎండు కర్ర పుల్లల్నీ వదలవు..

ఈరకం నత్తలు ఒక్క రాత్రిలో నర్సరీలను నాశనం చేయగలవు.

రాత్రి వేళ చురుగ్గా

ఆఫ్రికన్ నత్తలు ఆడ, మగ రెండూ ఒకే జీవిలో ఉంటాయి. వీటి పెరుగుదల సామర్థం చాలా ఎక్కువ. గుడ్ల నుంచి పుట్టిన నత్తలు 12నెలల్లో పెరిగిపోతాయి. వాతావరణం అనుకూలించినప్పుడు జూలై నుంచి ఫ్రిబవరి వరకు సుమారు 6 మాసాలు నుంచి 8 మాసాలు దీని సంతాన ఉత్పత్తికి అనుకూలం. నెలకు 100 నుంచి 400 గుడ్లు పెడుతుంది. ఒక నత్త తొలిఏడాది 100 గుడ్లు, రెండో ఏడాది 500 గుడ్లను రాళ్ల కింద, చెట్ల మొదళ్లలో పెడుతుంది. ఒక్కొక్క నత్త జీవిత కాలంలో ఐదు వేల వరకు పిల్లలను ఉత్పత్తి చేస్తుంది. అందు వల్ల వీటిసంఖ్య చాలా వేగంగా పెరుగుతుంది. ఈనత్తలు రాత్రి చురుగ్గా ఉంటూ.. పగలు నేలలో దాక్కుంటాయి. ఇవి 19 సెంటీ మీటర్ల పొడవు, 750 గ్రాముల బరువు పెరుగుతాయి.

వీటికి బొప్పాయి అత్యంత ఇష్టమైన ఆహారం. నిమ్మ, చామంతి, మృదువైన జామ, లేత ఆకులను ఇష్టంగా తింటాయి. కాలీఫ్లవర్, క్యాబేజీ, టమోటా మిరప, కంద, అల్లం, పసుపు, అరటి, సిట్రస్ పండ్లు, అలంకార మొక్కలు వంటి అనేక పంటలను తినేస్తాయి. ఆయిల్ పామ్, పత్తి, చామంతి, వక్క పంటలకు ఎక్కువగానే ఆశిస్తాయి.

అనుకూల వాతావరణ పరిస్థితులు

వరుసగా పడే వర్షాలు, మబ్బు వాతావరణం, తడి నేల, ఆకు చెత్త తడిగా ఉండటం, ఇవన్నీ ఈ నత్తలు పెరగడానికి తిరగడానికి అనుకూలం. అధిక వర్షాలు, వరదలు, చల్లని జల్లులతో కూడిన వాతావరణంలో ఎక్కువగా గుడ్లు పెడతాయి. మందపాటి కలుపు మొక్కలు, నేలపై ఉన్న మల్చింగ్, నీడ ఉన్న గట్లు నత్తలకు పగటి పూట ఆశ్రయాలుగా ఉంటాయి.

నివారణ పద్ధతులు..

పంట చేలల్లో కలుపు మొక్కలు తొలగించాలి. పొలంలో ఉన్న మిగతా చెత్త, అవశేషాలను తీసేయాలి. పొలాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. నీరు పగటిపూట మాత్రమే షెడ్యూల్ చేసిన సమయాల్లో ఇవ్వాలి. పొలంలో ఉన్న నత్తలను చేతితో ఏరి వాటిని 5 శాతం ఉప్పు నీటి (సాల్ట్ సొల్యూషన్)లో వేయాలి. ఈపద్ధతి ద్వారా 80 నుంచి 90శాతం నత్తలు చనిపోవడానికి దోహదం చేస్తుంది. పొగాకు కాండాలు (50 గ్రాములు) 1.5 లీటర్ల నీటిలో మరిగించి అది లీటర్ అయ్యే వరకు వేడిచేయాలి. అనంతరం 60 గ్రాముల కాపర్ సల్ఫేట్ లీటర్ నీటిలో కరిగించి కలపాలి. ఆ ద్రావణాన్ని పొలంలో పిచికారీ చేయాలి. నత్తల సంతతి ఎక్కువైనప్పుడు కాపర్ సల్ఫేట్ 1.5 గ్రాములతో పాటు ఫెర్రస్ సల్ఫేట్ 2 గ్రాముల ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి. నత్తల కదలికలను అడ్డుకునేందుకు పొలం చుట్టూ ఉప్పు నీరు తడిపిన గోనె సంచులను ఉంచాలి. మార్కెట్‌లో లభించే మెటాల్డిహైడ్ పెల్లెట్స్‌ను సాయంత్రం లేదా రాత్రి పూట ప్రతి హెక్టారుకు 5-10 కిలోల మేర వేసుకోవాలి. ఇవి విషపూరితం కనుక పిల్లలు, పెంపుడు జంతువులు తాకకుండా చూసుకోవాలి.

తినేందుకు పనికిరావు

ఆఫ్రికన్ నత్తలు అత్యంత ప్రమాదకరం. ఇవి విసర్జించే జిగురు లాంటి ద్రావణం అంటుకుంటే దురదలు, చర్మవ్యాధులు సోకుతాయి. కనుక ఇవి తినేందుకు పనికి రావు. చెరువులు, కాల్వలు, వరి పొలాల్లో ఎక్కువగా లభించే పిలా నత్త (ఆపిల్ నత్త), బెల్లమ్యా నత్త (నీటి నత్త)లను మాత్రమే తినొచ్చు. ఆఫ్రికన్ నత్తలను తినకూడదు.



షాలీరాజ్ (కీటక శాస్త్రవేత్త, నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం)



చంద్ర రాజేశ్వరరావు ఇంటివద్ద రామకృష్ణ

నిరాడంబర నేత చంద్ర రాజేశ్వరరావు

- సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

చల్లపల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నేత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు నిరాడంబర నాయకుడని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. చంద్ర రాజేశ్వరరావు జన్మస్థలం చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామాన్ని రామకృష్ణ సందర్శించారు. రాజేశ్వరరావు నివసించిన గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంపన్న వర్గంలో పుట్టిన రాజేశ్వరరావు తన యావదాస్తిని పేదప్రజలకు ఖర్చుచేశారని అన్నారు. సంపన్న కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు పూరింట్లో నివసించటమంటే ఆయన నిరాడంబరతకు నిదర్శనమని కొనియాడారు. అనంతరం రైతుసంఘం సీనియర్ నాయకులు పరుచూరు శ్రీనివాసరావును రామకృష్ణ పరామర్శించారు. కార్యక్రమంలో బుడ్డిగ జమిందార్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు ఉన్నారు.



పదోన్నతుల నియామకపత్రాలు అందజేస్తున్న కలెక్టర్ బాలాజీ

ఎనిమిది మంది బిల్ కలెక్టర్లకు పదోన్నతులు

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఎనిమిది మంది సీనియర్ బిల్ కలెక్టర్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. గురువారం బిల్ కలెక్టర్లకు కలెక్టర్ బాలాజీ, డీపీవో అరుణలు పదోన్నతుల ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో ఏఓ వేమవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సీహెచ్ సుబ్బారావు (గొల్లపూడి)ని గొల్లపూడి పంచాయతీలోను, పి.నాగేశ్వరరావు (నున్న)ను కంకిపాడు, సీహెచ్ ప్రభాకరరావు (పెదమద్దాలి)ని ఎలకుర్రు, డీవీ సాంబశివరావు (ఎనికేపాడు)ను గుంటుపల్లి, సోమాల రత్నకుమారి (గొడవర్రు)ను తోట్లవల్లూరు, బి.శ్రీనివాసరావు (కాకుళ్ళపాడు)ను కానుమోలు, ఆకూరి పద్మకుమారి (కనుమూరు)ను పసుమర్రు, క్యామర్ సుల్తానా (విస్సన్నపేట)ను షేర్ మహమ్మద్‌పేటకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులిచ్చారు.

మొంథా తుఫానులో సీఎం సన్నద్ధత అపూర్వం

- పునరావాస కేంద్రాల నిర్వహణ భేష్
- తుఫాను పోరాట యోధులను సత్కరించిన ఎమ్మెల్యే



ఆర్డీవో స్వాతిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాను సన్నద్ధతలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన శ్రద్ధ అపూర్వమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో అధికార యంత్రాంగం మొంథా తుఫానులో సమర్థవంతంగా సేవలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గురువారం మండల పరిధిలోని పులిగడ్డ ఇరిగేషన్ శాఖ అతిథిగృహంలో మొంథా తుఫాన్ పోరాట యోధులకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతీ ఏటా తుఫానులు, వరదలు ఎదుర్కొంటున్న అవనిగడ్డ నియోజకవర్గంలో తాజా తుఫాన్ సమయంలో తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించిన ప్రతీ ఒక్కరూ అభినందనీయులన్నారు. గత ఏడాదది వచ్చిన భారీ వరదలు, తాజా తుఫాను సమయాల్లో ప్రభుత్వ అధికారులు పునరావాస కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించటానికి ప్రధాన కారణం కూటమి ప్రభుత్వ తోడ్పాటు అని తెలిపారు. గతంలో శిబిరాల నిర్వహణకు అధికారులు ఇబ్బంది పడేవారని, కానీ కూటమి ప్రభుత్వం ముందుగా నిధులు కేటాయించి, అధికారులకు సంపూర్ణ సహకారం అందించటంతో అన్ని పునరావాస శిబిరాల్లో అప్పుడు వరద బాధితులు, ఇప్పుడు తుఫాన్ బాధితులు ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డీవో స్వాతి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి పెనుమూడి సాయిబాబు, డిఎస్పీ సిహెచ్.రాజా, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ఆకుల శివరామ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పత్తికి పరిహారం అందేనా!

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

- రైతుల ఆవేదనపై స్పందించిన కలెక్టర్ లక్ష్మీశ
- పంట నష్టంపై ఆరాతీయాలని ఆదేశం
- అధికారుల ఎదుట గోడు వెళ్లబోసుకున్న పలువురు బాధిత రైతులు



ఇంట్లో నిల్వ ఉంచిన పత్తిని వ్యవసాయాధికారులకు చూపుతున్న రైతు

నందిగామ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాను కారణంగా పత్తి పంటను నష్టపోయిన రైతుల ఆవేదన.. సీసీఐ కొనుగోళ్లపై 'ఆంధ్రజ్యోతి'లో వస్తున్న కథనాలకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ స్పందించారు. పత్తి రైతులను కలసి పరిస్థితిపై ఆరా తీయాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఆరాతీసేందుకు వచ్చిన అధికారులకు రైతుల తమ కష్టాలు చెబుతూ నిట్టూరుస్తున్నారు. ఆరా తీయడంతోనే సరిపెడతారా లేక సాయం అందిస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. రైతుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికారులు మిన్నకుండి పోతున్నారు. గురువారం 'ఆంధ్రజ్యోతి' వచ్చిన కథనానికి స్పందించిన కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో వ్యవసాయాధికారులు పంట తొలగిస్తున్న చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామానికి చెందిన రాయిడి వేణు రైతు వద్దకు వెళ్లారు. ఆయనకు ఉన్న ఇబ్బందులపై ఆరా తీశారు. రైతు వేణు నుంచి పూర్తి సమాచారాన్ని వ్యవసాయాధికారి గింజుపల్లి రమేష్ సేకరించారు. తాను, తన సోదరుడు కలసి సొంత భూమితో పాటు కొంత కౌలుకు తీసుకొని మొత్తం నలభై ఎకరాలలో పత్తి సాగు చేపట్టినట్టు తెలిపారు. అతివృష్టితో పాటు మొంథా తుఫాను వల్ల సర్వం కోల్పోయినట్టు తెలిపారు. ఇప్పటికి కేవలం ఎకరాకు మూడు క్వింటాళ్ల చొప్పున పత్తి ఇంటికి చేరిందని, పత్తి తీతలకు క్వింటాకు సుమారు మూడు వేల వరకూ ఖర్చు అయినట్టు తెలిపారు. తుఫాను అనంతరం పత్తి పూర్తిగా తడిచి తీసేందుకు కూడా కష్టంగా మారిందని, పత్తిని తీయించాలంటే అన్ని ఖర్చులతో కలసి క్వింటాకు 35 వందల వరకూ వెచ్చించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న పత్తి కొనే దిక్కులేక ఇంట్లోనే పెట్టుకున్నామని, అంత ఖర్చు చేసి ఇంకా పత్తిని తీసి ఏం చేయాలని ప్రశ్నించాడు. అందు వల్లనే పంట దున్ని వేస్తున్నట్టు చెప్పారు. తమ గోడును ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలకిస్తే తప్ప ఎవరూ తీర్చలేరని, ఆయన చొరవ తీసుకొని సీసీఐతో కొనుగోళ్లు చేయడంతో పాటు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.



యాగశాలలో చండీహోమం, పాల్గొన్న భక్తులు

ఇంద్రకీలాద్రిపై నూతన యాగశాల

ఇంద్రకీలాద్రి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రిపై అధునాతన సౌకర్యాలతో నిర్మించిన యాగశాల గురువారం ప్రారంభమైంది. ఆలయ చైర్మన్, ఈవో, పాలకమండలి సభ్యుల కృషి, దాత సహకారంతో భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో, దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) దంపతులు పాల్గొని యాగశాలను ప్రారంభించారు. యాగశాలలో ఇకపై ప్రతిరోజూ చండీ హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అమ్మవారికి జరిగే నవరాత్రి ఉత్సవాలు, ఇతర ముఖ్యమైన పండుగ రోజుల్లో నిర్వహించే బృహత్తర యాగాలు, క్రతువులు అన్నీ నూతన ప్రాంగణంలోనే జరుగుతాయి. యాగశాల నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని పూర్తిగా దాత సంగా నరసింహారావు భరించి సుమారు రూ. 5.50 కోట్లు ఖర్చు చేసినట్టు ఈవో, చైర్మన్ చెప్పారు. నూతన యాగశాల ప్రారంభోత్సవంలో చైర్మన్ బొర్రా రాధా కృష్ణ, సతీ సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీ చిన్ని

దుర్గగుడి అభివృద్ధి పనులపై ఎంపీ సమీక్ష

ఇంద్రకీలాద్రి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వర దేవస్థానం అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌పై దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వీకే శీనానాయక్, ఇంజనీరింగ్ అధికారులతో గురువారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈవో చాంబర్‌లో జరిగిన సమావేశంలో ఎంపీ మహామండపం, కనకదుర్గానగర్ ప్రాంతాలలో అభివృద్ధి పనుల గురించి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతి, భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించారు. ముఖ్యంగా మాస్టర్ ప్లాన్ త్వరితగతిన అమలు అయ్యే విధంగా చూడాలని ఎంపీ సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, ఈఈలు కోటేశ్వరరావు, రాంబాబు, డీఈలు, ఏఈలు, దేవస్థానం పాలకమండలి సభ్యురాలు ఎస్.సరిత, ప్రత్యేక ఆహ్వానితుడు వెలగపూడి శంకర్‌బాబు, పశ్చిమ ఏసీపీ దుర్గారావు, సీఐ గురు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో మల్లవోలు పీహెచ్‌సీ తనిఖీ

గూడూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పి. యుగంధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి డాక్టర్లు తరుణ్, రూపశ్రీ, మహితలకు పలు సూచనలు చేశారు. డెలివరీలు సక్రమంగా చేయాలని, విధుల్లో అలసత్వం వహించరాదన్నారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆ నలుగురు

(5వ పేజీ తరువాయి)

కాలుతో అడుగులు వేస్తానని చెప్పి పలు దాడుల్లో పాల్గొన్నాడు.

సమాచారం ఇస్తే చంపడమే

బీజాపూర్ జిల్లా ఉమ్మేరిపాలెం గ్రామానికి చెందిన మడవి చిన్మయ్ అలియాస్ మనీలా, గూడా గ్రామానికి చెందిన మడకం లక్మా అలియాస్ మదన్ దళానికి కమ్యూనికేషన్ వ్యవస్థలా పనిచేశారు. వారిలో లక్మా సంగాప్ డివిజనల్ కమిటీ మెంబర్. చిన్మయ్ పామేడు కమిటీ ఇన్‌చార్జి. ఇద్దరూ చిన్నతనంలోనే మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులయ్యారు. గ్రామాల్లో అగ్రనేతలు చేసిన ప్రసంగాలకు ప్రభావితమై దళంలో చేరారు. ఆయా ఏరియాల్లో ఉండే గ్రామాల్లోకి వెళ్లి యువతీ యువకులకు మావోయిస్టు పాఠాలు చెప్పేవారు. వారిని నెమ్మదిగా అడవుల్లోకి తీసుకెళ్లేవారు. భద్రతా బలగాలకు ఎవరైనా సమాచారం చేరవేస్తున్నారన్న విషయం తెలిస్తే వారి ప్రాణాలు తీసేవారు. కోరగట్ట బీజాపూర్ జిల్లాలో వంజం భీమా అనే వ్యక్తి భద్రతా బలగాలకు సమాచారం ఇస్తున్నట్టు చిన్మయ్ గుర్తించింది. ఈ విషయాన్ని లక్మాకు చేరవేసింది. దీంతో అతడిని ఇన్ఫార్మర్ నెపంతో హత్య చేశాడు. ఈ నలుగురిపై పోలీసులు బీఎన్ఎస్ 61(2), 109, 147, 148, 149, 189(2), 189(4), 189(5), ఉపా చట్టంలోని 13, 16, 17, 18, 18(ఎ), 18(బీ), 20, 21, 38, 39, 40, ఏపీపీఎస్ చట్టంలోని 8(1), 8(2), ఆర్మ్స్ చట్టంలోని 25(1)(ఏ) రెడ్‌విత్ 7, టెలీ కమ్యూనికేషన్స్ చట్టంలోని 42(3)(డీ)(ఎఫ్) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

30 ఏళ్లుగా షాక్‌లో..

(5వ పేజీ తరువాయి)

కారణంగా రైతులకు నయాపైసా కూడా చెల్లించకుండా పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ నున్న-జక్కంపూడి వరకు 12 కిలోమీటర్ల మేర డబుల్ సర్క్యూటెడ్ టవర్ లైన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కారణంగా నున్న పవర్‌గ్రిడ్ నుంచి జక్కంపూడి వరకు 12 కిలోమీటర్ల పొడవునా మొత్తం 77 ఎకరాల్లో అభివృద్ధి నిలిచిపోయింది. డబుల్ సర్క్యూటెడ్ లైన్ల కారణంగా భూముల ధరలు తగ్గాయి. నిర్మాణాలు చేపట్టేవారికి అనుమతులు రాక ఇబ్బందులు పడుతున్నారు.

సింగిల్ సర్క్యూటెడ్ లైన్‌లోనే విద్యుత్ సరఫరా

నున్న నుంచి జక్కంపూడి వరకు డబుల్ సర్క్యూట్ లైన్ వేసినా.. కేవలం ఒక వైపు సింగిల్ సర్క్యూట్ లైన్‌కే విద్యుత్ సరఫరా జరుగుతోంది. రెండో లైన్‌లో విద్యుత్ సరఫరా జరగట్లేదు. 30 ఏళ్లగా విద్యుత్ సరఫరా జరగకపోయినా లైన్ మాత్రం కొనసాగుతోంది. భవిష్యత్తులో కూడా డబుల్ సర్క్యూటెడ్ అవసరం లేదు. అలాంటపుడు నిరుపయోగంగా ఉన్న సింగిల్ సర్క్యూటెడ్ తొలగిస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ విషయంపై రైతులు కోర్టుకు వెళితే.. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. చట్టప్రకారం రైతులకు, స్థల యజమానులకు మార్కెట్ విలువలో 60 శాతం చొప్పున చెల్లించాలి. నున్న దగ్గర ఎకరం సగటున రూ.3 కోట్లు ఉంటుంది. ఈ లెక్కన రూ.140 కోట్ల మేర పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ పరిహారంగా చెల్లించాల్సి ఉంటుంది.

వెస్ట్ బైపాస్‌లో మరో లోపం

(5వ పేజీ తరువాయి)

వ్యక్తమవుతోంది. సిబ్బంది చేస్తున్న పనులపై సరైన పర్యవేక్షణ లేకపోవటం వల్లే ఈ లోపాలు తలెత్తుతున్నాయి.

ఎందుకిలా?

ఆర్వోబీలు నిర్మించే క్రమంలో సైడ్‌వాల్‌తో సమాంతరంగా అందులో మట్టి, ఇసుక, యాష్ వంటివి నింపాలి. సైడ్‌వాల్స్ మధ్య మెటీరియల్స్‌ను తడుపుతూ, చదును చేస్తూ గట్టి రోలింగ్ చేయాలి. అప్రోచ్ వాల్స్ మధ్య ఎర్త్ సాయిల్ గట్టిగా లేకపోతే ఈ లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. భూమి స్థితిగతులను అంచనా వేయటంలో విఫలమైనా సమస్యలు ఏర్పడతాయి. లోతుగా ఫౌండేషన్ వేయకపోయినా, ఫౌండేషన్‌లో కాంక్రీట్ నాణ్యతగా లేకపోయినా ఇలా జరుగుతుంది. ఆర్వోబీ పక్కనే ఉన్న నేలలో నీరు నిల్వ ఉండటం వల్ల కూడా ఇలాంటి ఇబ్బందులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడిని తట్టుకోలేక కూడా గోడలు బయటకు చొచ్చుకురావటం, పగుళ్ల ఏర్పడటం వంటివి జరుగుతాయి. వాహనాలు రాకపోకలు సాగించే క్రమంలో మరింత ఒత్తిడికి గురై ఒక్కసారిగా కూలే అవకాశాలు కూడా ఉంటాయి.

గౌతంరెడ్డి కారు దహనం కేసులో

నిందితుడి అరెస్టు

విజయవాడ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ నేత పూనూరు గౌతంరెడ్డి కారు దహనం కేసులో నిందితుడిని సత్యనారాయణపురం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పెజ్జోనిపేటకు చెందిన హరికోటి లెనిన్‌బాబు పెయింటర్. 2005 నుంచి కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అక్కడే కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. లెనిన్‌బాబుపై క్రైంసస్పెక్ట్ షీట్ ఉంది. అతడిపై కృష్ణలంక, మాచవరం, సూర్యారావుపేట, గవర్నరుపేట, వైజాగ్‌లోని పీఎం పాలెం స్టేషన్లలో 15చోరీకేసులున్నాయి.

అభిమాన నేతను దూషించినందుకే..

లెనిన్‌బాబు దివంగత నేత వంగవీటి మోహనరంగాకు వీరాభిమాని. ఆయన పేరుతో ఉన్న పలు సంఘాల్లో సభ్యుడిగా ఉన్నాడు. 2017లో ఒక టీవీ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో రంగాను కించపరుస్తూ పూనూరు గౌతంరెడ్డి చేసిన వ్యాఖ్యలు రెండు నెలల క్రితం లెనిన్‌బాబు యూట్యూబ్‌లో చూశాడు. దీంతో ఆగ్రహించిన లెనిన్‌బాబు అక్టోబరు 12న హైదరాబాద్ నుంచి విజయవాడకు వచ్చాడు. పెట్రోలును కొనుగోలు చేసి గౌతంరెడ్డి ఇంటి వద్ద రెక్కీ నిర్వహించాడు. ఎవరూ లేని సమయంలో ఏపీ40 జేబీ 1234 నంబరు కారుపై పెట్రోలు పోసి నిప్పంటించి పారిపోయాడు. దీనిపై గౌతంరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన సత్యనారాయణపురం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తును కొనసాగించారు. సీసీ ఫుటేజీని పరిశీలించి లెనిన్‌బాబుగా గుర్తించారు.

మంత్రి చొరవతో సమస్యకు పరిష్కారం

(5వ పేజీ తరువాయి)

యంత్రాంగం కదిలింది. రైతు వద్దకు వెళ్లి సంచులు పురమాయిస్తామని, లారీలు ఏర్పాటు చేస్తామని చెప్పడంతో సమస్య పరిష్కారమైంది.

చాలా ఆనందంగా ఉంది

\- చలసాని వెంకటేశ్వరరావు, రైతు

తాను పడుతున్న ఇబ్బందుల విషయం సోషల్ మీడియా ద్వారా మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి వెళ్లింది. గురువారం ఆయన ఫోన్ చేసి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. వెను వెంటనే కొందరు అధికారులు నాకు ఫోన్లు చేయగా, తహసీల్దార్ మస్తాన్ మరి కొందరు వచ్చి సంచులు ఏర్పాటు చేస్తాము, లారీలు పురమాయిస్తాము, మీకు అన్నివిధాలుగా సహకరిస్తామని చెప్పటంతో మిక్కిలి ఆనందం కలిగింది. గంటల వ్యవధిలో సమస్యకు పరిష్కారం లభించినందుకు మంత్రికి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తాం

\- తహసీల్దార్ మస్తాన్

తేమశాతం 17గా ప్రభుత్వం నిర్ణయించింది. రైతు చలసాని వెంకటేశ్వరరావు ధాన్యం తేమ శాతం 27గా ఉండటంతో ఆరబెట్టుకోమ్మని సూచించాం. ఎంత ధర వచ్చినా అమ్ముతానని రైతు తెలపటంతో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశాం.

బిరుదు ప్రదానం



బంటుమిల్లి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పెదతుమ్మిడి పార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సోమరాజుపల్లి నాగకుమార శర్మ శైవాగమ విశారద బిరుదు అందుకున్నారు. బాపట్లలో నిర్వహించిన శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి మహాకుంభాభిషేక మహాకృతువులో శంకర విజయేంద్ర సరస్వతి స్వామి నుంచి శైవాగమ బిరుదు అందుకున్నారు. ఆలయ ట్రస్టీలు, కమిటీ చైర్మన్ మట్టా నాగబాబు విజయలక్ష్మి దంపతులు, గ్రామపెద్దలు నాగకుమార శర్మకు అభినందనలు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	125, 134, 140
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 660

ఉంగుటూరు, ఉయ్యూరులో ప్రజాదర్బార్ నేడు

ఉంగుటూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 4గంటలకు ఉంగుటూరు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మండల స్థాయి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ప్రత్యేక అధికారి షేక్ షాహిద్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ పాల్గొని ప్రజల వద్దనుంచి వారి సమస్యలు, ఫిర్యాదులతో కూడిన అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

ఉయ్యూరు: ఉయ్యూరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె.రామారావు తెలిపారు.



గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు సాంకేతికతను వివరిస్తున్న ఎండీ కొసరాజు పవన్‌కృష్ణ

ఆక్వాసాగులో సాంకేతిక సహకారం అవసరం

» గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఆక్వా రంగంలో అత్యాధునిక సాంకేతిక సహకారంతో సాగు చేయడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. వీరవల్లిలోని ఆక్వా ఎక్సేంజ్ అగ్రిటెక్ ప్రై లిమిటెడ్‌లో ఆక్వా రంగంలో వినియోగించే సాంకేతికతను, పరికరాలను వాటి వినియోగాన్ని గురువారం పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆక్వాసాగులో ఆధునిక పద్ధతులపై నందివాడ మండలంలోని చిన్న, సన్నకారు రైతులకు నిర్వహించే శిక్షణకు ముందస్తు పరిశీలనగా ఆక్వానెక్స్‌ను సందర్శించినట్లు తెలిపారు. ఆక్వాసాగులో వినియోగించే అత్యాధునిక సాంకేతిక పరికరాలు, వాటి వినియోగం వల్ల రైతుకు కలిగే లాభాలను ఎండీ కొసరాజు పవన్‌కృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆక్వా నిపుణులు కిరణ్, హేమసుందర్, టీడీపీ నాయకులు పంద్రాజు సాంబశివరావు, చేకూరి జగన్మోహనరావు, అరికపూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఏఐపై శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ ప్రసాద్, ఏఐ విభాగాధిపతి సత్యశ్రీ తదితరులు

నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

» ఉషారామా కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్

ఉంగుటూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, అధునాతన ప్రాజెక్టులు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి సారించాలని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ సూచించారు. ఐసీడీ అకాడమీ, ఐబీఎం స్కిల్స్ బిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమమేధస్సు)పై స్థానిక కళాశాలలో నాలుగురోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిసింది. శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఏఐ ప్రాథమిక భావనలు, మెషిన్ లెర్నింగ్, మెథడ్స్ (పద్ధతులు), డేటా అనాలిసిస్, నిజ జీవితంలో ఏఐ అప్లికేషన్స్‌పై అవగాహన కల్పించారు. ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఆధారిత శిక్షణా కార్యక్రమాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐ విభాగాధిపతి సత్యశ్రీ, కో-ఆర్డినేటర్లు భాగ్యశ్రీ, మౌనిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీసేవ నిర్వాహకుడు కనిపించటంలేదని ఫిర్యాదు

ఉయ్యూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఉయ్యూరు రావిచెట్టు సెంటర్‌లో మీసేవ కేంద్రం నిర్వహిస్తున్న కుంచవరపు రవికుమార్ గురువారం తెల్లవారుజామున ఇంటి నుంచి బయటకు వచ్చి అదృశ్యమయ్యాడు. వివరాల ప్రకారం కుటుంబ సభ్యులు మేల్కొని చూడగా రవికుమార్ ఇంట్లో లేకపోవడంతో అతని కోసం వెతికారు. బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు ఫ్లోరా స్కూల్ రోడ్డులో వంతెన సమీపాన సీసీ కెమేరా పుటేజీలు చూడగా పుల్లేరు కాల్వ వంతెన వైపు వచ్చి అక్కడ నుంచి ఎటు వైపు వెళ్లింది కన్పించకపోవడంతో కాల్వలో వెతికించారు. ఆచూకీ లభించకపోవడంతో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నారు.

గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయాలి

» ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం గ్రంథాలయంలో బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



పెనమలూరు గ్రంథాలయంలో విజేతలతో సర్పంచ్ భాస్కరరావు, ఎంపీడీవో ప్రణవి



ఉయ్యూరులో..

గన్నవరం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలు అన్నింటిని డిజిటలైజేషన్ చేసి గ్రంథాలయాల్లో నిక్షిప్తమైన విజ్ఞానాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వెంకట్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయంలో గురువారం జరిగిన 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్రా సీతారామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయటం ద్వారా గ్రంథాలయాల్లోని విలువైన సంపదను భావి భారత పౌరులకు అందించగలుగుతామన్నారు. డీసీ వైస్‌చైర్మన్ జాస్తి విజయభూషణ్ కుమార్, ఇన్‌చార్జి సర్పంచ్ పాలడుగు నాని, టీడీపీ మండల అధ్యక్షుడు గూడపాటి తులసీమోహన్, కార్యదర్శి బోడపాటి రవి, ఎంపీటీసీలు, డీవైఈవో, లైబ్రేరియన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాదలో...

ముస్తాబాద గ్రంథాలయంలో వివిధ పోటీల్లో రాణించిన విజేతలకు రిటైర్డ్ న్యాయమూర్తి పి.జయబాబు, సర్పంచ్ వేము రాధాకృష్ణ, షేక్ ఇమాం, శివపార్వతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. లైబ్రేరియన్ కె.జ్యోతికుమారి పాల్గొన్నారు.

● **పెనమలూరు:** పెనమలూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎంపీడీవో ప్రణవి, పెనమలూరు సర్పంచి లింగాల భాస్కరరావులు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శేషగిరిరావు, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్‌ఎం బీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● **హనుమాన్‌జంక్షన్:** బాపులపాడు శాఖ గ్రంథాలయంలో వివిధ పోటీల్లో విజేతలకు గ్రంథాలయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు బహుమతులు పంపిణీ చేశారు. టీడీపీ బాపులపాడు గ్రామ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, బాపులపాడు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

● **ఉంగుటూరు:** మండలంలోని ఆత్కూరు, తేలప్రోలు, ఉంగుటూరు, మానికొండ గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఆత్కూరు గ్రంథాలయం ముగింపుసభలో ముఖ్యఅతిథులుగా ఎంపీపీ సరోజిని, ఎంపీడీవో ఇ.సత్యకుమార్, సర్పంచ్ బి.ఎస్తేరమ్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఉంగుటూరు, మానికొండ గ్రంథాలయాల్లో జరిగిన ముగింపు సభల్లో ముఖ్యఅతిథులుగా ఎంఈవో-2 జె.సాంబశివరావు, హెచ్‌ఎంలు అనిత, కమలారాణి, గ్రంథాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

● **ఉయ్యూరు:** ఉయ్యూరు శాఖ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ పోటీల్లో విజేతలైన బాలబాలికలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ముదునూరులో జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. పెదఓగిరాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామసర్పంచ్ త్రిపురం లక్ష్మి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు

● **హనుమాన్‌జంక్షన్ రూరల్:** కానుమోలు గ్రంథాలయాధికారి రహీం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ దన్నే దుర్గారావు, ఏపీ ఆర్టీసీ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ● వీరవల్లి గ్రంథాలయాధికారి స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సర్పంచ్ పిల్లా అనిత, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, ఉపసర్పంచ్ లంక అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

● **కంకిపాడు:** కంకిపాడు గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గురుస్వామి కోసూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు ఒక గొప్ప అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామకృష్ణ, అప్పారావు, టి. శేషుబాబు, ఎం. మల్లేశ్వర, కే. ఆయూష్, వెంకట శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.



వరి పొలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తదితరులు

రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

» ఎమ్మెల్యే బోడె ప్రసాద్

కంకిపాడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాను కారణంగా దెబ్బ తిన్న చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. మండలంలోని నెప్పల్లి గ్రామంలో కోతలకు సిద్ధంగా ఉన్న వరి పైరును గురువారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గంలో పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాల్లో సుమారు 7 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు చేశామన్నారు.. మొంథా తుఫాను కారణంగా పడి పోయిన, రంగు మారిన ధాన్యంను కూడా కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. తొందరపడి రైతులు కోతలకు వెళ్లకుండా చూడాలని, చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, అనుమోలు ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు 'మానవత' ఆర్థిక సాయం

హనుమాన్‌జంక్షన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): అప్పనవీడు గ్రామానికి చెందిన బోయిన శంకరావుకు వైద్యఖర్చులు నిమిత్తం గురువారం మానవత జంక్షన్ శాఖ సభ్యులు రూ.13వేలు ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక మానవత కార్యాలయంలో బాధితుడికి మానవత రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శాఖ అధ్యక్షుడు బాణాల నరసింహారావు, కార్యదర్శి పాబోలు గణేష్ తదితర సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కానూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కానూరు సబ్‌స్టేషన్ పరిధి రామతులసీ ఫీడర్, జేఆర్‌డీ ఫీడర్ మరమ్మతుల కారణంగా కానూరులోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ గుణదల ఈఈ పి. హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్పనానగర్, ఓల్డేజ్ హోం రోడ్డు, జేఆర్‌డీ, అమరావతి కాలనీ, మాణిక్యనగర్, శిరిడినగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

● **గన్నవరం:** స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పామర్తినగర్, రవణమ్మ చెరువు, దావాజీగూడెం, అల్లాపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫనాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కోరారు.



దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

ట్రైసైకిల్, తోపుడు బండ్లు అందజేత

ఉయ్యూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుడు, చిరు వ్యాపారులకు ట్రైసైకిల్, తోపుడు బండ్లు గురువారం అందజేశారు. రోటరీ నేత్ర వైద్యశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రవాస భారతీయురాలు వి.శారద ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగునికి ట్రైసైకిల్, ముగ్గురు చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్టు సెక్రటరీ వసంతరావు, రోటరీక్లబ్ అధ్యక్షుడు సీహెచ్ నాగ సుబ్రహ్మణ్యం, పున్నారావు, సంపత్ కుమార్, అనీస్, వెంకటేశ్వరరావు అమీర్ మీర్జా, రోటరీ వైద్యశాల మేనేజర్ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ బండి అందజేత

కంకిపాడు: మండలంలోని కుందేరు గ్రామానికి చెందిన మథనం శివ నాగలక్ష్మికి జీవనోపాధి కోసం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తనయుడు బోడె వెంకట్రామ్ గురువారం టిఫిన్ బండి అందచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. ● **పెనమలూరు:** మండల పరిధి వణుకూరుకు చెందిన నిరుపేద మహిళ నల్లమోతు శృతికి టీడీపీ నేత బోడె సురేష్ గురువారం టిఫిన్ బండిని అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు సంగెపు రంగారావు, పులి విజయ్, గుంటుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



యాంటీ మైక్రోబియల్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి అంజు, వైద్యారోగ్య సిబ్బంది

యాంటీ బయోటిక్స్ వినియోగంపై అవగాహన

కంకిపాడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : యాంటీ మైక్రోబియల్‌పై గురువారం ఉప్పలూరులో నిర్వహించిన అవ గాహన ర్యాలీలో మండల వైద్యాధికారి డాక్టర్ మంజు పాల్గొన్నారు. డాక్టర్ అంజు మాట్లాడుతూ యాంటీ బయోటిక్ మందులు విచ్చలవిడి వినియోగం ద్వారా ప్రజల్లో సైడ్ ఎఫెక్ట్స్ అధికంగా వస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వి.వి శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌ఈవో కృష్ణారావు, పీహెచ్‌ఎన్ రాజమని, హెల్త్ సూపర్ వైజర్లు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, పాల్గొన్నారు.

● **పెనమలూరు:** యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్సు కార్యక్రమంలో భాగంగా పోరంకి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. విరివిగా యాంటీ బయోటిక్స్ వాడడం వల్ల మానవ శరీరం త్వరగా వ్యాధులకు గురవుతుందని, శరీరంలోని భాగాలను కాపాడుకోవడానికి వీటి వాడకం వల్ల మంచి కంటే చెడే ఎక్కువగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరంకి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సుస్మిత, సీహెచ్‌వో కుమార్, సూపర్‌వైజర్ పురుషోత్తమ రాజు, సీహెచ్‌వో మాధురి తదితరులు పాల్గొన్నారు.

అనుమోలు సాహసయాత్ర అభినందనీయం

» మంత్రి నాదెండ్ల మనోహర్

పెనమలూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పోరంకి వాసి, సీనియర్ రాజకీయవేత్త, 67యేళ్ల వయస్సులో 5642మీటర్ల ఎత్తయిన ఎల్బ్రస్ పర్వతాన్ని అవలీలగా అధిరోహించిన సాహసవంతుడు అనుమోలు ప్రభాకరరావు అభినందనీయుడని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశంసించారు. బుధవారం పెనమలూరు నియోజవకర్గంలో ధాన్యం కొనుగోలు, రైతుల అభిప్రాయసేకరణకు పర్యటనకు వచ్చిన మంత్రి అనుమోలు సాహసయాత్రను తెలుసుకొని ఆయనను పిలిపించుకొని అభినందనలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో తన పేరును లిఖింపజేసుకొన్న అనుమోలు ప్రభాకరరావు యువతకు ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. కలెక్టర్ డీకే బాలాజీ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సమక్షంలో తాను సాధించిన రికార్డుకు సంబంధించిన ధ్రువపత్రాలను, తనకు వచ్చిన అవార్డులను మంత్రికి చూపించారు.



తన రికార్డులను, ధ్రువపత్రాలను మంత్రి మనోహర్‌కు చూపిస్తున్న అనుమోలు ప్రభాకరరావు

రైతుల ఆర్థికాభివృద్ధే సహకార సంఘాల లక్ష్యం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సహకార సంఘాలు పని చేస్తున్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ బ్యాంక్, హను మాన్‌జంక్షన్ బీఎం ఎం. అవినాష్ సూచించారు. రంగన్నగూడెం నేతాజీ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ కనకవల్లి శేషగిరిరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. పీఏసీఎస్ పరిధిలోని రంగన్నగూడెం, సింగన్నగూడెం, కోడూరుపాడు, ఉమామహేశ్వరపురం, శోభనాద్రిపురం గ్రామాల రైతులకు రైతునేస్తం, బంగారు రుణాలు లాంటి వివిధ పథకాలను వివరించారు. కర్షక మిత్ర, రైతునేస్తం, తదితర రుణాల్లో జాప్యం లేకుండా చూడాలని ఎన్‌ఎస్ఎల్పీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ కోరారు. ఈకార్యక్రమంలో పాల సొసైటీ అధ్యక్షుడు మొవ్వా శ్రీనివాసరావు, పీఏసీఎస్ డైరెక్టర్లు గండి శ్రీనివాసరావు, సముద్రాల రామయ్య, కార్యదర్శి వరలక్ష్మి, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేడీసీసీ బ్యాంకు మేనేజర్ అవినాష్, ఆళ్ల గోపాలకృష్ణ, తదితరులు

'తెంపల్లి'లో ఇంటింటి సర్వే

గన్నవరం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆత్కూరు పీహెచ్‌సీ పరిధిలోని తెంపల్లి గ్రామంలో ఇంటింట సర్వే గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ అంకూరి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులను నవంబరు నుంచి ఫిబ్రవరి వరకు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ సాన్స్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. క్యాన్సర్ సర్వే కూడా చేశారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మన విప్లవతారలు

ఉమ్మడి కృష్ణా నుంచి విప్లవ ఉద్యమంలోకి టీచర్ల అడుగులు

బెజవాడ వేదికగా కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులు

జాతీయ స్థాయిలో విప్లవోద్యమ శంఖారావం పూరించిన ఉద్దండులు ● కొందరు ఉద్యమంతోనే బాగా తెలిస్తే.. మరికొందరు చనిపోయే వరకూ తెలియదు!


సమాజాన్ని మార్చే ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూ ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి విప్లవోద్యమంలోకి అడుగులు వేశారు. జాతీయస్థాయిలో చెరగని ముద్ర వేశారు. కొన్ని దశాబ్దాల పాటు అజ్ఞాతంలో ఉంటూ సాయుధ పోరాటాల్లో పాల్గొన్నారు. జీవిత చరమాంకంలో అనారోగ్యాల బారిన పడి మృతి చెందారు. మావోయిస్టుల షెల్టర్ జోన్‌గా ఉండే ఉమ్మడి కృష్ణా జిల్లాలో పూర్వం విప్లవ ఉద్యమాల ఖిల్లాగా ఉండేది. అందులో బెజవాడ కీలక పాత్ర పోషించేది. ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి దేశ విప్లవోద్యమాన్ని మలుపుతిప్పిన ఉద్దండుల గురించి ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

ఆంధ్రజ్యోతి, విజయవాడ:



కృష్ణకుమారి అలియాస్ నర్మదక్క

గన్నవరం మండలం కొండపావులూరులోని ఓ మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన ఉప్పుగంటి నిర్మల కుమారి (అలియాస్ నర్మదక్క) మహారాష్ట్రలో కీలక దండకారుణ్య మహిళా నేతగా అవతరించారు. 2022లో ఏప్రిల్‌లో ఆమె కేన్సర్ వ్యాధితో మృతి చెందారు. స్థానిక విద్య అనంతరం పాలిటెక్నిక్ చదువు కోసం హైదరాబాద్ వెళ్లింది. హైదరాబాద్‌లో విద్యార్థుల విప్లవ రాజకీయాలపై ఆకర్షితులయ్యారు. కొంతకాలానికి విప్లవోద్యమానికి అంకితం కావాలని నిర్ణయించుకున్నారు. విప్లవోద్యమంలో చురుగ్గా పాల్గొంటున్న కిరణ్‌తో నిర్మలకు పరిచయమైంది. ప్రభాత్ అనే ఉద్యమ పత్రికను కిరణ్ నిర్వహించేవారు. ఆయన్నే నిర్మలకుమారి పెళ్లి చేసుకున్నారు. అనంతరం ప్రైవేటుగా హిందీ భాష నేర్చుకుని పట్టా సాధించారు. ఉద్యమ విస్తరణ, దండకారణ్య లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని మహారాష్ట్ర వెళ్లాల్సి వచ్చింది. అప్పట్లో అక్కడ ప్రవహించే నర్మదానదిని దృష్టిలో పెట్టుకుని పేరు మార్చుకున్నారు. 1987-1994 వరకు ప్రభాత్ పత్రికను నిర్వహించేవారు. 1991లో దండక్ అడవులలో నిర్వహించారు. 1994 నుంచి 2018 వరకు దండకారణ్యంలోనే గడిపింది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఎన్నో పోరాటాలు చేశారు. తెలుగులో అరుణతార, సృజన, మహిళా మార్గం వంటి పత్రికలు నడిపారు. 2014లో మహారాష్ట్ర గడ్‌చిరోలీలోని విప్లవ పోరాటాలు అనేక జిల్లాల్లో విస్తరించాయి. 2018 ఏప్రిల్ 22న కస్నూరు తమిరిగుండలో జరిగిన పోలీసు కాల్పుల్లో 40 మంది చనిపోయినా వెనకడుగు వేయలేదు. ఏనాడూ పోలీసులకు పట్టుబడని నర్మద 2018లో అనారోగ్యంతో బయటకు వచ్చి చికిత్స తీసుకోవాల్సి వచ్చింది. దీంతో పోలీసులకు పట్టుబడ్డారు. కేన్సర్ పేషంట్ అని చెప్పినా బెయిల్ రాలేదు. వైద్యం అందని పరిస్థితుల్లో ఆరోగ్యం క్షీణించగా హాస్పైస్ కేంద్రానికి తరలించారు. 2022 ఏప్రిల్ 20న మృతి చెందారు. ఇంత చరిత్ర ఉన్న నర్మదక్క గురించి స్థానికంగా ఆమె చనిపోయే వరకు తెలియకపోవటం గమనార్హం. జాతీయ పత్రికల్లో వార్తలు వచ్చాక నర్మదక్క మరెవరో కాదు ఉప్పుగంటి నిర్మలకుమారి అని తెలిసింది.



కొండపల్లి సీతారామయ్య

కొండపల్లి సీతారామయ్య.. పరిచయం అక్కర లేని పేరు. గుడివాడ వద్ద నందివాడ మండలం, లింగవరం స్వగ్రామం. ధనిక కుటుంబంలోనే జన్మించారు. జొన్నపాడులో పెరిగారు. చిన్నతనంలోనే కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లాలోని జన్నారంలో 2 దశాబ్దాల పాటు నివశించారు. జాతీయ నక్సల్ ఉద్యమంలో ప్రముఖ వ్యక్తిగా నిలిచారు. 1964లో భారత కమ్యూనిస్టు పార్టీ విడిపోయే సమయంలో రాజకీయ జీవితం నుంచి వైదొలిగారు. వరంగల్‌లోని సెయింట్ గాబ్రియేల్ ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్‌గా పనిచేశారు. అక్కడే ఇంగ్లీషు టీచర్‌గా పనిచేస్తున్న కేజీ సత్యమూర్తితో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలిసి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్ - లెనినిస్ట్)లో చేరారు. సీతారామయ్య సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యారు. 1972లో అంతర్గత కలహాలతో సీతారామయ్య కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీలో చేరారు. 1974లో సీపీఐ (ఎంఎల్) ఏపీ కమిటీని ఏర్పాటు చేశారు. 1977 ఏప్రిల్ 26న ఆయన్ను నాగపూర్ పోలీసులు అరెస్టు చేశారు. బెయిల్‌పై విడుదలయ్యాక అజ్ఞాతంలో ఉన్నారు. 1980లో విజయవాడ కేంద్రంగా కేజీ సత్యమూర్తితో కలిసి పీపుల్స్ వార్ గ్రూప్ (పీడబ్ల్యూజీ)ని ఏర్పాటు చేశారు. 1982లో హైదరాబాద్‌లోని బేగంపేట రైల్వేస్టేషన్‌లో పోలీసులకు పట్టుబడినా 1984లో తప్పించుకున్నారు. తర్వాత మళ్లీ పీపుల్స్ వార్ గ్రూప్ కార్యకలాపాలను కొనసాగించారు. అంతర్గత విభేదాలతో పీడబ్ల్యూజీలో నెంబర్ 2గా ఉన్న కేజీ సత్యమూర్తి, భైరెడ్డి సత్యనారాయణ రెడ్డి బహిష్కరణ జరిగింది. తర్వాత కొండపల్లి పార్టీపై పట్టు పెంచుకున్నారు. 1991లో మిగిలిన సభ్యులు కొండపల్లిని బహిష్కరించారు. 1993లో పోలీసులకు పట్టుబడ్డ కొండపల్లి కొన్నాళ్లకు విడుదలయ్యారు. జీవిత చివరి చరమాంకంలో విజయవాడలోని తన మనుమరాలి ఇంట్లో మృతిచెందారు.



కేజీ సత్యమూర్తి

మాజీ నక్సలైట్ నేత, ప్రముఖ విప్లవ రచయిత కేజీ సత్యమూర్తి (శివసాగర్) ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా జీ కొండూరు మండలానికి చెందినవారు. కందులపాడులో తన పెద్ద కుమారుడి ఇంట్లో ఆయన చనిపోయారు. కంకిపాడు మండలం పునాదిపాడు, వరంగల్ జిల్లా ఖాజపేటలోనరి సెయింట్ గాబ్రియేల్, ఫాతిమా పాఠశాలల్లో ఇంగ్లీషు టీచర్‌గా పనిచేశారు. ఇక్కడే కొండపల్లి సీతారామయ్యతో పరిచయం ఏర్పడింది. ఉద్యోగం తర్వాత వివాహం చేసుకున్నారు. ముగ్గురు సంతానం కలిగాక పూర్తిస్థాయి విప్లవ పోరాటకారుడిగా మారిపోయారు. 3 దశాబ్దాల పాటు అజ్ఞాతంలో ఉన్నారు. పీపుల్స్ వార్ గ్రూప్‌లో సీతారామయ్య తరువాత కేజీ నెంబర్ 2గా ఉన్నారు. పీపుల్స్‌వార్‌లో బ్రాహ్మణులు, రెడ్ల ఆధిపత్యం నడుస్తోందన్న ఆరోపణలు చేశారు. తర్వాత ఆయన్ను పీపుల్స్‌వార్ నుంచి బహిష్కరించారు. దీంతో సాధారణ జీవితంలోకి వచ్చారు. 70ఏళ్ల వయసులో భార్య శివపార్వతితో కలిసి ఉన్నారు. సంతానం కూడా కొన్నాళ్లపాటు పోరాటంలో ఉండి సాధారణ జీవితంలోకి ప్రవేశించారు. చుండూరు ఊచకోత తర్వాత దళిత ఉద్యమ శ్రేణులతో కలిసి పనిచేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని చార్వాక ఆశ్రమం, దళిత మహాసభ వ్యవస్థాపకుడు కత్తి పద్మారావు స్థాపించిన లుంబినీ వనంలో ఉంటూ అంబేద్కర్‌ను అధ్యయనం చేశారు. అంబేద్కర్ సూ ర్యుడు వంటి పుస్తకాన్ని రచించారు. దళిత విప్లవ కవిగా పేరు సాధించారు. 1968 నుంచి 1972 వరకు కేజీ రాసిన 'గెరిల్లా విప్లవ గీతాలు' 1972 నుంచి 1973 వరకు రాసిన 'జనం ఊపిరి', 'పది వసంతాలు', 'ఉద్యమ నెలబాలుడు' వంటి రచనలు ప్రాముఖ్యత పొందాయి.

స్నేహలతా రెడ్డి

కృష్ణాజిల్లా తేలప్రోలు గ్రామానికి చెందిన బొమ్మారెడ్డి స్నేహలతా రెడ్డి నక్సల్‌బరీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని గెరిల్లా పోరాటాలు నిర్వహించారు. ఎమర్జెన్సీ సమయంలో మహబూబాబాద్ జిల్లాలోని ఒక గ్రామంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. తేలప్రోలు గ్రామంలో ఓ ధనిక రైతు కుటుంబంలో ఆమె జన్మించారు. ఏలూరులో డిగ్రీ బీఎల్ చదివారు. ఆ రోజుల్లోనే స్నేహలతారెడ్డి ఉన్నత విద్య అభ్యసించారు. ఆంధ్ర యూనివర్శిటీలో ఎంఏ చేశారు. ఉద్యోగం అవసరం లేకపోయినా కాలక్షేపానికి ఏలూరు బాలుర కాన్వెంట్‌లో టీచర్‌గా పనిచేశారు. పురుషాధిక్యత కింద నలిగిపోతున్న స్త్రీ హక్కులను కాపాడేందుకు ఎన్నో కథలు, కవితలు రాశారు. ఈసమయంలో విప్లవోద్యమంపై ఆకర్షితురాలయ్యారు. విప్లవం ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని గ్రహించి 1973లో గెరిల్లా దళంలో చేరారు. భుజాన గన్ పెట్టుకుని సాయుధ దాడుల్లో పాల్గొన్నారు. గెరిల్లా దళానికి రాజకీయ బోధకురాలిగా పనిచేశారు. 1974లో ఆమె మరణించారు.



జడ్పీ సీఈవోకు ఎంపీపీ రాజీనామా పత్రం



విస్సన్నపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విస్సన్నపేట ఎంపీపీ పిల్లి మెర్సి వనజాక్షి తన పదవికి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్టు గతంలో ప్రకటించారు. ఈనేపథ్యంలో గురువారం జిల్లా పరిషత్ సీఈవో కే కన్నమనాయుడికి ఆమె రాజీనామా పత్రాన్ని అందించి ఆమోదించాలని కోరారు.



సిబ్బందికి నగదు రివార్డులు అందిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

అంతర్రాష్ట్ర బైక్ దొంగ అరెస్ట్

సిబ్బందికి రివార్డులు అందించిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

పామర్రు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): అంతర్రాష్ట్ర బైక్ దొంగను పట్టుకోవటంలో పామర్రు పోలీసుల చూపిన ప్రతిభ అభినందనీయమని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు అన్నారు. పామర్రు మండలం జుజ్జువరం గ్రామానికి చెందిన అంతర్రాష్ట్ర బైక్ దొంగ భాస్కరరెడ్డిని గురువారం అరెస్ట్ చేసి మీడియాకు వివరాలు తెలిపారు. భాస్కర్‌రెడ్డి నుంచి రూ 22.50 లక్షల విలువైన 45 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. భాస్కర్‌రెడ్డి 26 చోట్ల బైక్‌లను దొంగిలించాడని, హీరో గ్లామర్ బైక్‌లను ఎక్కువగా చోరీ చేశాడన్నారు. ఈ బైక్‌లను రూ.2వేలు, రూ.3వేలకు తాకట్టు పెట్టేవాడన్నారు. ఉమ్మడి జిల్లాల్లోని 8 పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఈ చోరీలకు పాల్పడినట్టు చెప్పారు. దొంగను పట్టుకోవటంలో చాకచక్యం చూపిన సీఐ సుభాకర్, ఎస్సై రాజేంద్రప్రసాద్, సిబ్బంది సత్యకళ బృందానికి ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు అభినందనలు తెలిపి రివార్డులు అందించారు.



విద్యార్థినిని, సిబ్బందితో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ అరుంధతి

మేజిస్ట్రేట్ గురుకుల పాఠశాల సందర్శన

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

గుడివాడ రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మోటూరు గురుకుల పాఠశాల విద్యార్థులకు సక్రమంగా భోజనం, అన్ని వసతులు కల్పించాలని గుడివాడ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అరుంధతి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ నెల 6న ఆంధ్రజ్యోతిలో ఇద్దరు విద్యార్థులకు గాయాలవగా స్పందించిన ఆమె గురువారం గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల నుంచి వివరాలు తెలుసుకుని ఏమైనా సహాయ సహకారాలు కావాలా? అని అడిగారు. విద్యార్థులను ఆప్యాయంగా చూసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులున్నా తెలియజేయవచ్చునన్నారు. భోజనం, ఇతర సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివిధ ప్రాంతాలకు రైళ్లు పొడిగింపు

రైల్వేస్టేషన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వివిధ ప్రాంతాలకు పలు రైళ్లను పొడిగిస్తున్నట్టు విజయవాడ రైల్వే డివిజన్ సీఆర్వో నుస్రత్ ఎం మండ్రూపకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 07033 కాకినాడ టౌన్-మైసూర్ రైలు డిసెంబరు 1 నుంచి జనవరి 12 వరకు సోమ, శుక్ర వారాల్లో నడుస్తుంది. 07034 మైసూర్ - కాకినాడ టౌన్ రైలు డిసెంబరు 2 నుంచి జనవరి 13 వరకు మంగళ, శనివారాల్లో నడుస్తుంది. 07153 నర్సాపూర్ - ఎస్ఎంవీటీ బెంగళూరు రైలు వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 9 వరకు శుక్రవారాల్లో నడుస్తుంది. 07154 ఎస్ఎంవీటీ బెంగళూరు - నర్సాపూర్ రై లు జనవరి 3 నుంచి 10 వరకు శనివారాల్లో నడుస్తుంది. 07165 హై దరాబాద్ - భువనేశ్వర్ రైలు డిసెంబరు 2 నుంచి జనవరి 27 వరకు మంగళవారాల్లో నడుస్తుంది. 07166 భువనేశ్వర్ - హైదరాబాద్ రైలు డిసెంబరు 3 నుంచి జనవరి 28 వరకు బుధవారాల్లో నడుస్తుంది.

రాష్ట్రాన్ని సువర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం

● టీడీపీ వనసమారాధనకు విశేష స్పందన ● తరలివచ్చిన మంత్రులు, పార్టీ నేతలు



వనసమారాధన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, చిత్రంలో ఎంపీ కేశినేని చిన్ని, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

మోపిదేవి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని సువర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తున్నట్టు కృష్ణా జిల్లా ఇన్‌చార్జ్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. మోపిదేవి వార్పు వద్ద మామిడితోటలో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం కార్తీక వనసమారాధన నిర్వహించారు. మూడు జిల్లాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు విశేష సంఖ్యలో రావటంతో మోపిదేవిలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టినా తట్టుకుని కార్యకర్తలు నిలబడ్డారన్నారు. పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయించినా, నియోజకవర్గ ఇన్‌చార్జ్ లేకపోయినా కార్యకర్తలు బలంగా నిలబడ్డారన్నారు. త్వరలోనే నియోజకవర్గానికి ఇన్‌చార్జ్‌ను నియమిస్తారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పైలట్ ప్రాజెక్టుగా 7 ఈఎస్ఐ హాస్పిటల్స్, 175 నియోజకవర్గాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలిపారు.

సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం: మంత్రి పార్థసారథి

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు శరవేగంగా చేపడుతున్నట్టు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో అమలు చేసిన పథకాల కంటే 18 నెలల్లో కూటమి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.20వేలు అదనంగా ప్రయోజనం చేకూర్చినట్టు తెలిపారు. వచ్చే ఉగాది నాటికి రాష్ట్రంలో కొత్తగా 5 లక్షల పక్కా గృహాలు నిర్మించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు.

దేవుడు మాన్యాలు ఆక్రమించుకున్న నీచ చరిత్ర: మంత్రి రవీంద్ర

దేవుడికి చెందిన భూములు ఆక్రమించుకుని భగవంతుడాగాడి శాపానికి గురై పరాజయం పాలైన వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన సదస్సులో రూ.13.5 లక్షల కోట్లు పెట్టుబడులు రావటం చంద్రబాబు గొప్పతనానికి నిదర్శనమన్నారు.

సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం: ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎన్నికల హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిన మహోన్నత వ్యక్తి చంద్రబాబు అన్నారు.

బలమైన కార్యకర్తలున్న పార్టీ టీడీపీ: ఎంపీ శివనాథ్ (చిన్ని)

గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు బలంగా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో తీసుకెళ్లేందుకు బీహార్‌లో పర్యటిస్తుండగా, మనీలాండరింగ్ కేసుల్లో కోర్టుకు హాజరైన పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్‌రెడ్డి విమర్శిస్తుండటం హాస్యాస్పదమన్నారు.

నేతల ప్రసంగాలతో భరోసా

మోపిదేవి వార్పు వద్ద బొందలపాటి వెంకటేశ్వర ప్రసాద్ మామిడితోటలో నిర్వహించిన టీడీపీ వనసమారాధనలో పాల్గొన్న మంత్రులు వాసంశెట్టి సుభాశ్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారధి, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, సచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, శాసన మండలి మాజీ సభ్యుడు పరుచూరి అశోక్ బాబు చేసిన ఉపన్యాసాలు పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి. దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీడీపీ నేతలు బొబ్బా గోవర్ధన్, రావి నాగేశ్వరరావు, నడకుదుటి జనార్ధనరావు, మండవ బాలవర్ధి, బండే శ్రీనివాసరావు, తుమ్మల చౌదరిబాబు, ఎంపీపీ రావి దుర్గావాణి, పైడిపాముల కృష్ణకుమారి, మోర్ల జయలక్ష్మి, మేడికొండ విజయ్, కర్రా సుధాకర్ పాల్గొన్నారు.

పాఠశాల నిధుల స్వాహాపై వారంలోగా నివేదిక ఇవ్వండి

● విచారణకు మంత్రుల ఆదేశం

మోపిదేవిలోని మత్స్యకారుల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నాడు-నేడు నిధుల స్వాహా ఘటనపై విచారణ నిర్వహించి వారం రోజుల్లోగా నివేదిక అందించాలని మంత్రులు కొలుసు పార్థసారథి, వాసంశెట్టి సుభాష్ ఆదేశించారు. మోపిదేవి వార్పు వద్ద జరిగిన తెలుగుదేశం పార్టీ వనసమారాధనలో పాల్గొన్న వారికి పాఠశాలలో నిధులు స్వాహా ఘటనను ఎంపీటీసీ కొమ్ము పవన్ కుమార్, కో-ఆప్షన్ సభ్యుడు చందన రంగారావు, జిల్లా తెలుగు రైతు అధికార ప్రతినిధి గవిని శివరామకృష్ణ, డొకిపర్తి బాలకోటేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ సంఘం నేతలు కోలా బాలాజీ వర్మ లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. పరిశీలించిన మంత్రి పార్థసారథి డీఈవో, సమగ్ర శిక్షా అభియాన్ ఏపీసీలతో ఫోన్‌లో మాట్లాడి స్వయంగా పాఠశాలను సందర్శించి పనులను పరిశీలించి నివేదిక వారం రోజుల్లో అందించాలన్నారు. అలాగే ఈ అవకతవకలపై విజిలెన్స్ అధికారులతో విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటానని తెలిపిన వాసంశెట్టి సుభాష్ అధికారులకు పలు సూచనలు చేశారు.



వివరాలు తెలుసుకుంటున్న మంత్రులు

విద్యాసంస్థల్లో ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించాలి

● ఏపీ సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు

కానూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోత్సహించే వ్యూహాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీ శ్రీనివాసరావు అన్నారు. ఇన్నోవేషన్, డిజైన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ థీమ్‌తో 2 రోజల పాటు జరిగే కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ గురువారం కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ వర్సిటీలో ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల డీఈవోలు, డైట్ ప్రిన్సిపాల్స్, ఎస్ఈఆర్‌టీ సభ్యులు పాల్గొన్న ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో అధునాతన భావాలు అభివృద్ధి చెందాలని, ఇందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన సర్వశిక్ష స్టేట్ అడిషనల్ పీడీ డాక్టర్ ఎంఆర్ ప్రసన్నకుమార్ విద్యలో ఆవిష్కరణల ప్రాధాన్యతను వివరించారు. ఏఐసీటీఈ ఇన్నోవేషన్ సెల్ అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరెక్టర్ (భారత ప్రభుత్వం) డాక్టర్ ఎలంగోవన్ కరియప్పన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగిస్తూ 2 రోజుల వర్క్‌షాప్‌లో నేర్చుకున్న అంశాలను ఆయా జిల్లాల్లోని విద్యాసంస్థల్లో అమలుచేయాలన్నారు. సిద్ధార్థ వర్సిటీ ప్రో. వీసీ ఏవీ రత్నప్రసాద్, రిసెర్చ్ అండ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ ఎం సునీత, ప్రొఫెసర్ వెంకట్రావు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎలంగోవన్ కరియప్పన్, వేదికపై ఏపీ రత్నప్రసాద్, సునీత తదితరులు

సుబ్బారాయుడి సన్నిధిలో మంత్రి సారథి



మోపిదేవి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని గురువారం సాయంత్రం దర్శించుకున్నారు. అధికారులు, అర్చక బృందం ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని విశేష పూజలు చేసిన మంత్రికి అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వామి చిత్రపటం, ప్రసాదాలు మంత్రికి అందించారు. అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, పార్టీ నేతలు ఆయన వెంట ఉన్నారు.

స్వామి సేవలో స్వచ్ఛాంధ్ర కమిషనర్

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కమిషనర్ వెంకట రామిరెడ్డి మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్నారు. పుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పర్యవేక్షకుడు మధుసూదనరావు స్వామి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.

వృద్ధులపై పిల్లలు దృష్టి పెట్టడం ఒక బాధ్యత

● జిల్లా న్యాయాధికారి గోపీ

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వృద్ధులైన తల్లిదండ్రుల ఆలనా పాలనా చూడటం పిల్లల గురుతర బాధ్యతని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపీ అన్నారు. గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాల్యం నుంచి పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణారావు వృద్ధుల పరిరక్షణకు ఉన్న చట్టాలను వివరించారు. వృద్ధులకు ఉచిత న్యాయ సలహాలు, ఉచిత న్యాయ సాయం అందిస్తామన్నారు. జిల్లా వృద్ధులు, దివ్యాంగుల జిల్లా అధికారి కామరాజు మాట్లాడుతూ ఈడేపల్లి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉచితంగా ఆశ్రయం కల్పిస్తున్నామన్నారు. జిల్లా సీనియర్ సిటిజన్ల సంఘ అధ్యక్షుడు గంగా జలరావు మాట్లాడుతూ వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం, న్యాయవ్యవస్థ కలిసి పనిచేయాలన్నారు. కారుమూరి రాజేంద్ర ప్రసాద్, ఎండీ సిలార్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలోనే నియోజకవర్గం అభివృద్ధి

● ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

హనుమాన్‌జంక్షన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లాలోని గన్నవరం నియోజవర్గం మొత్తాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం బాపులపాడు పశువైద్య శాలలో పశు సంవర్ధక శాఖ, స్థానిక స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలోని గన్నవరం నియోజకవర్గం మొత్తాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలిపితేనే అన్ని వర్గాల ప్రజానీకానికి మేలు జరుగుతుందన్నారు. అందుకే గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని ప్రతిపాదన పంపామన్నారు. మూగజీవాల ఆరోగ్యంపై బాధ్యతతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు, మందులు అందించడానికి ముందుకు వచ్చిన స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వీరమాచనేని సత్యవసాద్, శ్రీదేవి దంపతులను అభినందించారు. గోవులకు పూజలు చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. మూలకొట్టు సెంటర్‌లో టీడీపీ గ్రామ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ స్థూపం వద్ద యార్లగడ్డ జెండా ఆవిష్కరించారు. అక్కడి నుంచి పశువైద్యశాల వరకు ఎమ్మెల్యేను ర్యాలీగా తీసుకుని వెళ్లారు. మహిళా నేత వడ్డిల్లి లక్ష్మీ ఆధ్వర్యంలో మహిళలు హారతులతో స్వాగతం పలికారు. వయోభారంతో అనారోగ్యానికి గురైన సీనియర్ నేత తూమాటి ప్రసాదరావును పరామర్శించారు. కూటమి నేతలు దయాల రాజేశ్వరరావు, చలమలశెట్టి రమేష్‌బాబు, వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయికల్యాణి, కొమ్మారెడ్డి రాజేష్, మొవ్వా వెంకటేశ్వరరావు, వీరమాచనేని బుజ్జి, మేడిపూడి రామ్మోహన్‌రావు, చిన్నాల చిన్నా, దుట్టా శివన్నారాయణ, మొవ్వా వేణుగోపాల్, తోట మురళీధర్ పాల్గొన్నారు.



మెగా పశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 660

ఆటో బోల్తా .. 9మందికి తీవ్ర గాయాలు

పమిడిముక్కల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కూలీలతో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడిన సంఘటన ముళ్లపూడి వద్ద గురువారం చోటుచేసుకుంది. దాసరిపాలేనికి చెందిన 12మంది కూలీలు ముళ్లపూడిలో వరికోత కోసం దుకు వెళుతుండగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో 9 మంది కూలీలకు గాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం స్థానిక ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఏడుగురికి చికిత్స చేసి పంపించారు. మరో ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి , దర్యాప్తు చేస్తున్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శివశంకర్

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తోట్లవల్లూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మూడే శివశంకర్ కోరారు. బొడ్డపాడు రైతు సేవా కేంద్రంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించొద్దని కోరారు. ఉప సర్పంచ్ కె శివశంకర్, వీఆర్వో నాగేశ్వరరావు, వీఏఏ బెన్నీ, ఎంపీడీవో కుమార్, నాగార్జున, మరీదు నాగేశ్వరరావు, పి. వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయానికి విరాళం

గుడ్లవల్లేరు : వేమవరం కొండాలమ్మ అమ్మవారి ఆలయానికి గుడ్లవల్లేరుకు చెందిన భక్తుడు గుదే వెంకటేశ్వరరావు రూ.10,116ల విరాళాన్ని గురువారం అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణుమోహన్‌కు నగదును వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావును ఆలయ నిర్వాహకులు సత్కరించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ అనుమతిచ్చిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రజావేదికలో జాతీయ రహదారుల శాఖ, మున్సిపల్ ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వేశాఖ సాంకేతిక అనుమతులు ఆలస్యం కావడంతో నిర్మాణ పనుల్లో అవాంతరాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. భీమవరం, మచిలీపట్నం రైల్వేగేట్లపై నిర్మాణ పనులు చేపట్టేందుకు రైల్వే శాఖ అనుమతులు ఇచ్చిందని వివరించారు. రైల్వే గేట్ల వద్ద కల్వర్టు, ఎస్ఎన్‌డీ కేబుల్స్ నిర్మాణాలకు రైల్వే శాఖకు జాతీయ రహదారుల శాఖ రూ.8కోట్లు చెల్లించిందన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రత్యేక చొరవతోనే నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎన్.హెచ్ డీఈ సత్యనారాయణ, ఏఈ శరత్‌చంద్ర, మున్సిపల్ ఇంజినీర్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ: నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో తాగునీటి వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రజలకు సురక్షిత తాగునీటిని అందిస్తున్నామని, మరింత అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా జాబితా, త్వరలో మంజూరు కానున్న ప్రతిపాదనలను అధికారులు ఎమ్మెల్యే వెనిగండ్లకు వివరించారు. గుడ్లవల్లేరు మండలంలోని వడ్లమన్నాడు, గుడ్లవల్లేరు, పెంజెంద్ర, కట్టవానిచెరువు, గాదెపూడి, తాడిచర్ల, లంకదొడ్డి, పెసరమిల్లి తదితర గ్రామాల్లో రూ.1.50కోట్లతో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో నీటి వ్యవస్థల అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపామని అవి త్వరలో ఆమోదం పొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈశ్రీనివాస్, ఏఈ రూపేష్, గుడివాడ ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జ్ రాణి పాల్గొన్నారు.



ఎన్‌హెచ్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

రుణాలను సొంత అవసరాలకు వినియోగించొద్దు

● వై.హరిహరనాథ్

గుడ్లవల్లేరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా సంఘాలకు ఇస్తున్న శ్రీనిధి, సీఐఎఫ్, ఉన్నతి, బ్యాంక్‌లింకేజ్ రుణాలను గృహావసరాలకు, సొంత అవసరాలకు వినియోగించకోవద్దని, ఇస్తున్న రుణాలతో వ్యాపారాలు నిర్వహించి ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని డీఆర్‌డీఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ వై.హరిహరనాథ్ అన్నారు. గుడ్లవల్లేరులోని వెలుగు భవనంలో ఎనిమిది మండలాల మహిళా సమాఖ్య సంఘాల ఏపీఎం, మండల అక్కౌంటెంట్‌లకు విజన్‌బిల్డింగ్‌పై కొనసాగుతున్న శిక్షణా తరగతులను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం డ్వాక్రా సంఘాల ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండల సమాఖ్య వార్షిక లక్ష్యాలను, మార్పు అంశాలను, ప్రగతికి పలు సూచనలను చేశారు. డ్వాక్రా మహిళలు కేవలం ఆర్థిక వ్యవహారాల్లోనే కాకుండా సామాజిక అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎన్ సత్యభామ, ఏపీఎంఎం పాండురంగ ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిహరనాథ్

ఏఐ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

● ఏఐ శిక్షకులు బాలాజీ

గుడివాడ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి) : కృత్రిమ మేధస్సు(ఏఐ)పట్ల విద్యార్థులు అవగాహన కలిగి, ప్రస్తుత టెక్నాలజీ ధోరణులకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవలసిన అవసరాన్ని గుర్తించాలని ఏఐ శిక్షకులు బాలాజీ బొప్పిడి అన్నారు. గురువారం స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఈవై, మైక్రోసాఫ్ట్ సంయుక్తంగా నిర్వహించిన " ఏఐ స్కిల్స్ పాస్‌పోర్టు" అంశంపై ఒక రోజు వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ ప్రాముఖ్యతను, నిర్మాణాత్మక, నిర్మాణాత్మకం కానీ డేటాను ఎలా ప్రక్రియ అవుతాయో వివరించారు. మెషిన్ లెర్నింగ్ అనేది కృత్రిమ మేధస్సులోని ముఖ్యమైన అంశమని, అందులో నిర్మాణాత్మక డేటా ఆధారంగా నమూనాలు రూపొందించుకోవచ్చునని తెపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు ఎల్ఆర్‌కే ప్రసాద్, కె.ఎస్ అప్పారావు, కోశాధికారి పర్వతనేని కృష్ణప్రసాద్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఏఐ శిక్షకులు బాలాజీ

మండల సమావేశం 29న

గుడివాడరూరల్: మండల సమావేశం ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్నామని ఎంపీడీవో విష్ణుప్రసాద్ గురువారం తెలిపారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

● డాక్టర్ డి.సుధారాణి

కూచిపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మినుము సాగులో యాజమాన్యపద్ధతులతోనే అధిక దిగుబడులు సాధించొచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.సుధారాణి పేర్కొన్నారు. మినుము పంట సాగులో మేలైన సమగ్ర యాజమాన్య పద్ధతులపై కాజ గ్రామ రైతులకు ఘంటసాల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక మొత్తంలో రసాయనాల వినియోగం వల్ల సాగు ఖర్చులు పెరిగి ఆదాయం తగ్గుతుందన్నారు. రసాయనేతర పద్ధతులు అవలంబించి అవశేష రహిత పంటలు సాగు చేయాలన్నారు. మినుము పంట సాగులో విత్తనాల ఎంపిక, విత్తనశుద్ధి, తెగుళ్ల సమగ్ర యాజమాన్యం మొదలగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త రేవతి, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డి.సుధారాణి

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీడీవో విమాదేవి

పెదపారుపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): భూమి సమస్యల పరిష్కారమే స్వమిత్వ సర్వే లక్ష్యమని , గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విమాదేవి తెలిపారు. గురువారం ఈదులమద్దాలిలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిధిలోని ఇళ్లు, ఖాళీ స్థలములను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మ్యాపింగ్ ద్వారా సర్వే చేశామన్నారు. గ్రామసర్పంచ్ వంగర హిమబిందు విష్ణు కుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామసభకు డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ పర్యవేక్షణాధికారిగా వ్యవహరించారు. మండల సర్వేయర్ ఎం.బసవయ్య, పంచాయతీ కార్యదర్శులు జి.అహల్య, పి.దయామణి, టి.కిరణ్ కుమార్, మోచర్ల నాగమణి, సచివాలయ సర్వే అసిస్టెంట్ రాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఎంపీడీవో విమాదేవికి అర్జీ అందజేస్తున్న రైతులు



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

పెదపారుపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఖో-ఖో రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-17, అండర్-14 విభాగాల్లో యలమర్రు జడ్పీ పాఠశాల బాలబాలికలు ఎంపికయ్యారని ఆ ప్రధానోపాధ్యాయుడు జి.మధుమోహన్‌రెడ్డి తెలిపారు. అండ ర్ 17 విభాగంలో పాఠశాల నుంచి పదోతరగతి విద్యార్థు లు జి.అనిత, డి.చరిత శ్రీ, కె.నరేంద్రలు, 9వ తర గతి విద్యార్థులు వి.మణికంఠ, ఎస్.సుప్రజలు ఎం పికయ్యారన్నారు. అండర్ 14 బాలబాలికల విభాగంలో 8వ తరగతి విద్యార్థులు డి.యోగిత, కె.సిద్ధివినాయక్, వి.వరుణ్ తేజ , 6వ తరగతి విద్యార్థులు ఎస్.సాత్విక, జి.జాషువా ఎంపికయ్యారన్నారు. ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను , వ్యాయామోపాధ్యాయుడు పి.ఎస్.సోమేశ్వరరావును ఉపాధ్యాయులు పాఠశాల విద్యాకమిటీ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.విజయకుమార్, పి.అంబేడ్కర్, వి.సాంబశివరావు, కె.పద్మజ పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతుల్లో ఆక్వాసాగు ప్రయోజనకరం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఆక్వారంగంలో అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో సాగు చేయడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వీరవల్లిలోని ఆక్వా ఎక్సేంజ్ అగ్రిటెక్ ప్రై లిమిటెడ్‌లో ఆక్వారంగంలో వినియోగించే సాంకేతికతను, పరికరాలను వాటి వినియోగాన్ని గురువారం పరిశీలించారు. ఆక్వాసాగులో వినియోగించే అత్యాధునిక సాంకేతిక పరికరాలు వాటి వినియోగం వల్ల రైతుకు కలిగే లాభాల గురించి ఎండీ కొసరాజు పవన్‌కృష్ణ వివరించారు. ఆధునిక అక్వాసాగులో ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఆఫ్ ట్రేసబిలిటీ పేరుతో రైతులకు శిక్షణ, అవగాహన కల్పించనున్నట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని అక్వా రైతులందరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్వా నిపుణులు కిరణ్, హేమసుందర్, టీడీపీ నాయకులు పంద్రాజు సాంబశివరావు, చేకూరి జగన్మోహనరావు, ఆరికపూడి శ్రీనివాస్, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

షాట్‌పుట్ పోటీలకు ఉపాధ్యాయుడి ఎంపిక



శ్రీనాథ్

గుడ్లవల్లేరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరు మండలం పెంజంద్ర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కె.ఎల్.శ్రీనాథ్ రాష్ట్ర స్థాయి షాట్‌పుట్ పోటీలకు ఎంపికయ్యారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ షాట్‌పుట్ సెలక్షన్లలో కె.శ్రీనాథ్ కృష్ణాజిల్లా తరుపన పాల్గొన్నారు. మెన్స్ వెటరన్ 40-50 వయస్సు విభాగంలో షాట్‌పుట్ ఆడి తృతీయ స్థానం సాధించారు. ఈ పోటీల్లో తొలిమూడు స్థానాలు సాధించిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. కాగా జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడల్లో రాష్ట్రం తరుపున శ్రీనాథ్ ప్రాతినిధ్యం వహించనున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీనాథ్ ను అభినందించారు.

మహిళపై దాడి .. కేసు నమోదు

గుడివాడ రూరల్: సకాలంలో చీటీ డబ్బులు కట్టలేదని మహిళపై దాడికి పాల్పడిన ఘటన వరివర్తిపాడులో గురువారం చోటుచేసుకుంది. వరివర్తిపాడుకు చెందిన బోలెం శివమల్లేశ్వరి(42) అదే గ్రామానికి చెందిన పలవలసి లక్ష్మీ దగ్గర చీటీ వేసింది. సకాలంలో చీటీ డబ్బులు చెల్లించలేదనే నేపంతో పలవలస లక్ష్మీ మరో ముగ్గురు కలసి శివమల్లేరిపై దాడి చేసింది. ఈ ఘటనపై ఆమె బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె పిర్యాదు మేరకు గురువారం ఎస్సై చంటిబాబు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణు ప్రసాద్

● ఎంపీడీవో విష్ణుప్రసాద్

గుడివాడ రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో విష్ణుప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన వివిధ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రామన్నపూడిలో స్వచ్ఛ కార్యక్రమాలు గ్రామం మొత్తం నిర్వహిస్తున్నందున కార్యదర్శులు హాజరు కావాలని కోరారు. గ్రామాలు పరిశుభ్రం చేయటమే కాకుండా అంటువ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఇళ్ల వద్ద మురుగునీరు లేకుండా చూడాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీవో జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్తంభం

పొంచి ఉన్న ప్రమాదం

గుడివాడ : తుప్పు పట్టి ఇప్పుడా...అప్పుడా అన్నట్టు ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం తొలగింపులో విద్యుత్‌శాఖ అధికారులు తాత్సర్యం చేస్తున్నారు. తమ పరిధి కాదంటూ అధికారులు తప్పించుకుంటున్నారు.

జాతీయ రహదారి 216ఎ వెంబడి స్థానిక మల్లాయిపాలెం రైల్వేగేటు వద్ద ఎప్పటి నుంచో ఇనుప విద్యుత్ స్తంభం ఓ వైపుకి ఒరిగి ప్రమాదకరంగా ఉంది. స్తంభం అడుగు భాగం పూర్తిగా తుప్పు పట్టి ఎప్పుడు పడిపోతుందో తెలియని దుస్థితి నెలకొంది. రూరల్, పట్టణ ఏఈలు తమ పరిధి కాదంటే తమ పరిధికాదని దాటవేస్తూ వస్తున్నారు. ఇటీవల రహదారివెంబడి ఉన్న చెత్తను తొలగిస్తూ పంచాయితీ అధికారులు ఇనుప విద్యుత్ స్థంబానికి దన్నుగా మట్టిని వేశారు. ఇప్పటికే మూడో వంతు ఒరిగి విద్యుత్ వైర్లు మెలికలు పడుతున్నాయి. పలుమార్లు టీడీపీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇషాక్ విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి సమస్యలను తీసుకెళ్లినప్పటికీ ఎవరికీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంభాన్ని తొలగించాలని ఇషాక్ డిమాండ్ చేస్తున్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

గుడివాడ, నవంబరు20(ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ఘనంగా ముగిశాయి. ముగింపు సభలో కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్రబాబు మాట్లాడారు. అనంతరం గ్రంథాలయ అధికారి ఎస్.శరత్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఆలియా బేగం, ఏఐ విభాగాధిపతి సతీష్ చంద్ర, కామర్స్ విభాగాధిపతి కె.శ్రీనివాసరావు, శిరీష పాల్గొన్నారు. స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి.



శరత్‌కుమార్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ రవీంద్రబాబు

గుడివాడ రూరల్ : చౌటపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. గ్రంథాలయాధికారి రత్నదాసు ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు, కౌతవరం శాఖాగ్రంథాలయాల్లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఎంపీడీవో ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, గ్రంథాలయాధికారి టి.వాణి, ప్రసాద్ పాల్గొన్నారు.

కూచిపూడి: గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. సర్పంచ్ పూర్ణచంద్రరావు, ఎంపీపీ కొండేటి ఇందిర, ఎంఈవో శ్రీలక్ష్మి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు, జడ్పీ పాఠశాల హెచ్ఎం ఉమశ్రీ, గ్రంథాలయ అధికారిణి కృష్ణకుమారి పాల్గొన్నారు.



మొవ్వలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో శ్రీలక్ష్మి

పెదపారుపూడి : పెదపారుపూడిలోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభను గురువారం నిర్వహించారు. ఎంపీడీవో విమాదేవి , తహసీల్దార్ బి.శ్రీను నాయక్ ,డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాసరావు, హెచ్ఎం నాగమల్లేశ్వరరావు, లక్ష్మీ పాల్గొన్నారు.

పమిడిముక్కల: గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా మేడూరు శాఖ గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారయ్యారు. నీటి సంఘం ఉపాధ్యక్షుడు వై.శ్రీరంగం, స్కూల్ హెచ్ఎం శ్రీని వాసరావు, లావణ్య పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 660





మహా దివ్య పడిపూజ 23న

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : లోకకల్యాణార్థం ఈనెల 23న మూడు వేల మంది అయ్యప్ప దీక్షాధారులతో కోనేరుసెంటర్‌లో మహాదివ్య పడిపూజ నిర్వహిం చనున్నట్లు అఖిల భారత అయ్యప్ప స్వామి దీక్షా ప్రచార సమితి గౌరవాధ్యక్షుడు మోటమర్రి బాబా ప్రసాద్ తెలిపారు. పడిపూజ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఆమంచి వాసుదేవ హనుమంతరావు,ఉసా వెంకటేశ్వరరావు, దేసు వెంకట సుబ్రహ్మణ్యం, కాంతారావు, ఊర రామాంజనేయులు పాల్గొన్నారు.



రాధా-రంగా మిత్ర మండలి మహిళా కమిటీతో బుల్లెట్ ధర్మారావు

రాధా-రంగా మిత్ర మండలి బందరు పట్టణ మహిళా కమిటీ ఏర్పాటు

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : రాధా రంగా మిత్ర మండలి పట్టణ మహిళా కమిటీ నియామకం జరిగింది. అధ్యక్షురా లుగా విన్నకోట సంధ్య, కోశాధికారిగా జూపూడి శాంతకుమారి, ప్రధాన కార్యదర్శిగా సామినేని మల్లిక, కార్యవర్గ సభ్యులుగా మస్కేపల్లి మణికు మారి, కొమ్ము ప్రభావతి, తోట విజయకుమారి, ఏల్చూరి సుధారాణి, మోటేపల్లి లక్ష్మీపద్మజ, కూనపరెడ్డి లక్ష్మి, తుమ్మా కామేశ్వరి, ఆమ్ముల కల్యాణి నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్, రాధా-రంగా మిత్ర మండలి ఆంధ్ర, తెలంగాణా అధ్యక్షుడు, జన సేన నేత బుల్లెట్ ధర్మారావు మహిళా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రత్నం బుజ్జి, దాసు శ్రీనివాస్, మత్తి వెంకటేశ్వరరావు, మట్టా దత్తుడు, వస్సెంరెడ్డి ప్రసాద్, మోగంటి బాలాజీ, కొరిడ సుశీల, బదుగు ఉమాదేవి, లంకిశెట్టి నీరజ, మాచేపల్లి ఉపారాణి, వస్సెంరెడ్డి కుమారి, దూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, తలారి నాగమల్లేశ్వ రరావు, విన్నకోట సుబ్బారావు, రంగా అభిమానులు, కుటుమి నాయకులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో మాట్లాడుతున్న చైర్మన్ నెట్టెం రఘురామ్

కేడీసీసీబీ ఉద్యోగుల రక్తదానం

మచిలీపట్నం, నవంబరు20 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లా సహకార కేంద్రబ్యాంకు (కేడీసీసీబీ)ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. కేడీసీసీబీ ప్రధాన కార్యాలయంలో సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. కేడీ సీసీబీ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభిం చారు. గ్రామీణప్రాంతాల్లోని రైతులు, డ్వాక్రాసంఘాల సభ్యు లు ఆర్థి కంగా నిలదొక్కుకునేలా కేడీసీసీబీ తనవంతు సేవలను అందిస్తోంద న్నారు. సహకారవారోత్సవాలలో భాగంగా కేడీసీసీబీ సిబ్బంది, అధికా రులు బాధ్యతతో వ్యవహరించి రక్తదానం చేసి సేవాభావాన్ని చాటి చెప్పారని అన్నారు. కేడీసీసీబీ సీఈవో ఎ శ్యామ్‌మనోహర్, జిల్లాసహకార శాఖ అధికారి చంద్రశేఖరరెడ్డి, మచిలీపట్నం డివిజన్‌ఆధికారి పణికుమార్, బ్యాంకు అధికారులు రంగబాబు, పీఏ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బ్రాహ్మణుల అభివృద్ధి మంత్రి రవీంద్రతోనే సాధ్యం



ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, సాయిని సత్యన్నారాయణ ఫణికుమార్

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షే మం మంత్రి కొల్లు రవీంద్రతోనే సాధ్యమని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వి.వి. పణికుమార్ అన్నారు. పరాస పేటలో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. వేణుగోపాలస్వామి గుడి చైర్మన్‌గా నియమితులైన దూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, టీడీపీ నగర ఉపాధ్యక్షుడిగా నియమితులైన వేమూరి సాయిలను వి.వి. పణికుమార్, ఏఆర్‌కే మూర్తి ఘనంగా సత్కరించారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి కృషితో పరాసపేటలో బ్రాహ్మణ స్మారక భవనం మంజూరైందని తెలిపారు. ... ఏఆర్‌కే మూర్తి, చైర్మన్ కొనకళ్ల నారాయణరావు సహకా రంతో పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి నిరుద్యోగ యువతకు తోడ్పాటు నందించేలా కృషి చేస్తామన్నారు. బ్రాహ్మణ సంఘం నాయకులు కాను కొలను వడివిరరావు, ఎ.సుబ్రహ్మణ్యం, శాఖారి రాధాకృష్ణమూర్తి, పిఎస్ ఎఎస్ఆర్ శర్మ, జెఐఎస్ఎస్ఆర్ శర్మ, వడ్డమన్నాటి మారుతీ దివాకర్, జెవి ఎఆర్ మూర్తి, మార్కెట్ యార్డు డైరెక్టర్ బోడవరపు లక్ష్మీప్రసన్న, న్యాయ వాది సర్వా లలితకుమారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చినవెంకటేశ్వరరావు

పెడన, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పెడన మండలం మడక గ్రామం వద్ద 216 జాతీయ రహదా రిపై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డాడు. లంకలకలవగుంట గ్రామా నికి చెందిన మట్టపల చినవెంకటేశ్వర రావు (60), సిరంగి నాగమల్లేశ్వరరావు (59) కూలి పనుల నిమిత్తం గురువారం ఉదయం ద్విచక్ర వాహనంపై మడక బయలుదేరారు. వారి ద్విచక్ర వాహనాన్ని మడక గ్రామం వద్ద బందరు నుంచి నరసాపురం వెళుతున్న కారు ఢీకొంది. చినవెంకటేశ్వర రావు అక్కడికక్కడే మృతిచెందాడు. ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న నాగమల్లేశ్వరరావు తీవ్ర గాయాలపాలై బందరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. ఎస్సై జి. సత్యనారాయణ చేస్తున్నారు.

పట్టపగలే రెండిళ్లలో చోరీ

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మచిలీ పట్నంలోని మాచవరం తెడు ఫ్యాక్టరీ వద్ద గురువారం పట్టపగలు రెండిళ్లలో చోరీ జరిగింది. కొండలమ్మ ఆలయంలో ఉద్యోగం చేస్తున్న రాజులపాటి కుమారి, ఐదు రోడ్ల మండలం పోలాటితిప్పలో పనిచేస్తున్న వరసా సాంబశి వరావు ఉదయం ఇంటికి తాళాలు వేసి ఉద్యోగాలకు వెళ్లిపోయారు. సాయంత్రం ఇంటికి వచ్చే సరికి తలుపులు బద్దలుకొట్టి ఉన్నాయి. బోరు ఇరి గిందని గ్రహించి చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు ఎనిమిది సవర్ల బంగారం, రూ.20 వేలు చోరీకి గురయిందని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కాగిత పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కృష్ణప్రసాద్

పెడన, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : బైపాస్‌రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కేడీసీసీ బ్యాంకు రిటైర్డు ఉద్యోగి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మట్టా బాబూరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గురువారం పరామర్శించారు. బాబూరావు చిత్రపటానికి నివాళులర్పించారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, తన తండ్రి కాగిత వెంకట్రావుతో బాబూ రావుకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. ఎన్నికలలో తన విజయం కోసం బాబూరావు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన ఉమ్మిటి రామలింగం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శిం చారు. శ్యామలయ్య, చందన నాగేశ్వరరావు, హన్ను, పూలబాబు, కమ్మ గంటి బాబు, వహాబ్‌ఖాన్, జితేంద్ర, ఎలిగిట్ల ప్రసాద్, యర్రపోతు నాగేశ్వ రావు, కొల్లాలర్ మట్టా శివపావని పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల



అవనిగడ్డలో బహుమతులందిస్తున్న ఎమ్మెల్యే మండలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొని వివిధ పోటీల విజేతలకు అందచేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రిపాటి గోపీచంద్‌కు మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవ పురస్కా రాన్ని అందజేశారు. తాను గ్రంథాలయంలో చదువు కోవడం వల్లే విజ్ఞానాన్ని పొందానన్నారు. సెల్‌ఫోన్లు ఎక్కువగా చూడటం వల్ల గ్రంథపఠనం, గ్రంథాలయా లకు దూరమవుతున్నారన్నారు. తెలుగుపండితుడు పోతురాజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు విడియాల చక్రవర్తి, మాన వత సేవా సంస్థ అధ్యక్షుడు జికెపోకర్ కుమార్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వి.వి. పణికు మార్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్‌లు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు రావాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. అవనిగడ్డ శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు అందజే శారు. విశ్రాంత ప్రిన్సిపాల్ గుడిసేవ విష్ణుప్రసాద్, కొండవీటి ఈశ్వరరావు, గ్రంథాలయ అధికారిణి ప్రభ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

పెడన : గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల్లో విజేతలైన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బళ్ల మల్లికార్జునప్రసాద్, విశ్వభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ అనుముకొండ గోరి ప్రసాద్, గ్రంథాలయ అధికారి షేక్ కాలేషా, అభివృద్ధి కమిటీ సభ్యులు వేమల రమేష్, కట్లా గణేష్, టీడీపీ నాయకుడు వహాబ్‌ఖాన్, కొసనం లోకనాథం, డా. సయ్యద్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. **పెడన రూరల్ :** నందమూరు వానవీ ఇంజనీరింగ్ కళాశాలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ బిఆర్ఎస్, డైరెక్టర్ జోనపాటి బాబా, రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమ తులు అందజేశారు. డీసీ చైర్మన్ పోతన స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, సర్పంచ్ లింగం సులోచనా రాణి, లింగం విజయకుమార్, రామిరెడ్డి భవన్నారా యణ, గ్రంథాలయాధికారి నాగరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొ న్నారు. **బంటుమిల్లి :** అర్తమూరు బ్రాంచి గ్రంథాల యంలో గ్రంథాలయ అధికారి ఎం. పుష్పరాణి అధ్య క్షతలో విజేతలకు బహుమతులు అందజేశారు. అర్త మూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యా యులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఘంటసాల :** మంటసాల గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చైర్మన్ తోట కన కదుర్గ ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ పోటీల విజేత లకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధి కారి ఎం.శరత్ కుమార్ అధ్యక్షతలో జరిగిన కార్యక్ర మంలో ప్రధాన శాస్త్రవేత్త డా.శత్రుఘ్న లలిత, రిటైర్డ్ ఎంఈవో పోతన వెంకటేశ్వరరావు, ఉపాధ్యా యులు నాగరాజు, జయప్రద, ప్రజ్ఞ, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీకాకుళం గ్రంథాలయంలో విజేతలకు సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆత్తలూరి గోపీచంద్, టీడీపీ నేత దాసం రామకృష్ణ, గ్రంథాలయ అధికారి కృపారావు విద్యార్థు లకు బహుమతులు అందజేశారు. కొడాలిలో పీఏసీ ఎస్ అధ్యక్షుడు గుత్తికొండ వరప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు కొండవీటి నీలవేణి, హెచ్ఎం పోతన లక్ష్మీ శ్వరరావు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి ఎం.సుబ్బారావు పర్యవేక్షించారు. **కోడూరు :** ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారిణి వైష్ణపలత అధ్యక్షతన జరి గిన కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పూత బోయిన కరుణకుమార్, నాగేంద్రం పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

చల్లపల్లి : చల్లపల్లి శాఖా గ్రంథాలయంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మదర్ థెరెసా పాఠశాల విద్యార్థిని జలజ కూచిపూడి నాట్యప్రదర్శన అలరించింది. గ్రంథాలయాధికారి కెంగకేష్‌కుమార్, విశ్రాంత హెచ్ ఎం జివి.తాతారావు, బీపాండురంగారావు, హెచ్ఎం బివాసుదేవరావు, విస్సంశెట్టి గుప్తా, కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అధికారి పి. వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. **మోపిదేవి :** గ్రంథాలయ శాఖాధికా రిణి కె.సోమలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు పీహెచ్‌సీ డాక్టర్ ఆర్యా బహుమతులు అందించారు. **గూడూరు :** గూడూ రు గ్రంథాలయంలో ఎంపీపీ సంగా మధుసూదన

వైభవంగా లక్ష బిల్వార్చన, దీపోత్సవం



లక్ష బిల్వార్చన చేస్తున్న పండితులు



భావదేవరపల్లిలో లక్ష దీపోత్సవంలో భక్తులు

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : గొడుగుపేట శాంతమల్లేశ్వర స్వామి దేవ స్థానంలో లక్ష బిల్వార్చన వైభవంగా జరిగింది. వేద పండితుడు విష్ణుభొట్ల సూర్యనారాయణ శర్మ ఆధ్వ ర్యంలో రుద్రహోమం చేశారు. ఆలయ అభివృద్ధి కమి టీ అధ్యక్షుడు ఉడత్త కృష్ణచైతన్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. రాబర్ట్సన్‌పేట రామలింగేశ్వర స్వా మి దేవాలయం, బచ్చుపేట శాంతామల్లేశ్వర స్వామి, ఈడేపల్లి జోడుగుళ్లు, సర్కిల్‌పేట మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, కొత్తపేట నాగేశ్వర స్వామి వారి దేవాలయాల్లో కార్తీకమాసం ముగింపు సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున దీపారాధనలు చేశారు.

భావదేవరపల్లిలో లక్ష దీపోత్సవం

నాగాయలంక : భావదేవరపల్లిలో విశ్వేశ్వర, దత్తాత్రేయ సమేత షిర్డీ సాయిబాబా సత్సంగ సమాధి మందిరంలో కార్తీక మాసం అమావాస్య సందర్భంగా గురువారం సాయంత్రం లక్ష దీపోత్సవ నేత్రపర్వంగా జరిగింది. సర్పంచ్ మండలి ఉదయ బాస్కర్, జి.పాండురంగారావు, ఆలయ ధర్మకర్త తూటాకుల చక్రవర్తి, తుటాకుల రాము పర్యవేక్షించారు. శ్రీరామపాదక్షేత్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆల యంలో కార్తీక మాసం చివర రోజు కర్పూర హారతిని నిర్వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ చైర్మన్ ఆలూరి శ్రీనివాస రావు, మం డవ బాలవర్ధిరావు, తలశిల స్వర్ణలత, ఉప్పల లీలా కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామికి నవనీతం అలంకారం



చల్లపల్లి : లక్ష్మీపురం దుర్గా పార్వతీసమేత సోమేశ్వరస్వా మికి నవనీతం (వెన్న) అలం కారం చేశారు. అర్చకులు భమిడిపాటి బాలసుబ్రహ్మ శర్మ ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు పెద్దఎ త్తున స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

మురుగునీటితో ధాన్యం సాగు చేయొద్దు

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : డ్రైయిన్ మురుగు నీటితో ధాన్యం పంట సాగు చేయడం మానిది కాదని మండల వ్యవసాయ శాఖాధికారి రామకుమార్, తహసీల్దార్ నాగమాషణం తెలిపారు. బుద్దాలపాలెం, బొర్రపోతుపాలెం గ్రామాల్లో గురువారం వ్యవసాయాధికారి రామ్‌కుమార్, తహ సీల్దార్ నాగమాషణం, ఇరిగేషన్ ఏఈ కట్టా హరీష్, డిప్యూటీ ఇంజనీర్ అపర్ణ, శిరీష, వీఆర్వో మోహనరావు పర్యటించారు. బుద్దాలపాలెం సర్పంచ్ డి. బాబూ రావు, టీడీపీ నాయకుడు కాగిత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

యార్లగడ్డ మాజీ సర్పంచ్ పోలిశెట్టి సంపూర్ణ మృతి



సంపూర్ణ (ఫైల్)

చల్లపల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : యార్లగడ్డ మాజీ సర్పంచ్ పోలిశెట్టి సంపూర్ణ (72) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందా రు. సంపూర్ణ 1995 నుంచి 2001 వరకు సర్పంచ్‌గా పనిచే శారు. సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో ఉత్తమ పంచా యతీ అవార్డు అందుకున్నారు. సంపూర్ణకు భర్త సాంబ శివరావు, ముగ్గురు సంతానం ఉన్నారు. ప్రముఖులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

అనధికారంగా పిల్లలను దత్తత తీసుకోవద్దు

బంటుమిల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పిల్లలను అనధికార దత్తత చేసుకుంటే అనేక అనర్థాలు కలుగుతాయని సీడీపీవో సమ్మద్రవేణి అన్నారు. బంటుమిల్లిలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పిల్లల దత్తత కార్యక్రమం అధికారంగా జరగాలన్నారు. అనధికారంగా దత్తత తీసుకో వడం వల్ల పిల్లల అవయవాలు తొలగించి , బిక్షాటన చేయించే ప్రమాదం ఉందన్నారు. ఆడపిల్లలయితే కొంత కాలం పెంచి శారీరకంగా హింసించడం వంటి అనర్థాలు ఉంటాయన్నారు. చట్టప్రకారం దత్తత తీసుకోవడం వల్ల అన్ని హక్కులు ఉంటాయని తెలిపారు. చిన్నపిల్లలను మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టినా, వెట్టి చాకిరి చేయించినా ఆ శిక్షార్హులని సూపర్‌వైజర్ నాగలక్ష్మి తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ రాజ్యం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోండి

నాగాయలంక, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకున్న లబ్ధిదారులు నెలాఖరు లోగా తమ పరిధిలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ తాడేపల్లి కార్తికేయ తెలిపారు. గృహాలు లేని వారు సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చల్లపల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డ 132 కెవి సబ్‌స్టేషన్‌లో సాంకేతిక లోపం కారణంగా అవనిగడ్డ నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శా ఖ ఉయ్యూరు ఈఈ బి.సుధాకర్‌బాబు, అవనిగడ్డ ఇన్‌చార్జి డీఈ షలి శివనాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు నిర్వహించాల్సి ఉన్నందున వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

షాపుల ఏర్పాటుకు వేలంపాట 25న

పెడన, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పైడమ్మ అమ్మవారి జాతరలో ఉత్సవ ప్రాంగణం, గూడూరు రోడ్డుకు ఇరువైపులా ఆం గళ్లు ఏర్పాటు చేసుకునే వ్యాపారుల నుంచి రుసుము వసూలు చేసు కునే హక్కుకు ఈనెల 25వ తేదీ సాయంత్రం 4 గంటలకు మునిసి పల్ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఇన్ చార్జి కమిషనర్ రామాంజనేయులు తెలిపారు. వేలంలో పాల్గొనద లచిన వారు పాట సమయంలో రూ. 50 వేలు డిపాజిట్ కట్టాల న్నారు. పాడుదారుడు పాట ఖాయం చేసిన రోజు సాయం త్రం 5 గంటలలోపు పాడిన సొమ్ము మొత్తం మునిసిపల్ కార్యాలయంలో నగదు రూపంలో చెల్లించాలన్నారు.

ధాన్యం కొనుగోలు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

పెడన రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది అప్రమత్తతతో ఉండి రైతులకు ఎలాం టి ఇబ్బంది లేకుండా చూడాలని పౌరసరఫరాల శాఖ ఎపీఏవో రత్న కిషోర్ అన్నారు. గురివిందగుంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురు వారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో 18 ధాన్యం కొనుగోలు కేంద్రా లున్నాయి. ఏవో జెన్ని రైతులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

బంటుమిల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మైనర్లు వాహ నాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై గణేష్‌కు మార్ హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లకు గురువారం కౌన్సెలింగ్ ఇచ్చారు. తల్లిదండ్రులను పిలిపించి అవగా హన కల్పించారు. జరిమానా విధించారు.

కట్లపల్లి చెరువు పరిశీలన

పెడన రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కొంకేపూడి శివారు కట్లపల్లి గ్రామంలో ఊరచెరువు పక్కన మట్టిని తవ్వి తోలు కుపోయారని గ్రామానికి చెందిన మోదుగుమూడి దుర్గారావు ఆది కారులకు ఫిర్యాదు చేశారు. డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డితో కలిసి డీఎల్‌పీవో రజావల్లా చెరువును పరిశీలించారు. చెరువును సర్వే చేయాలని ఆదేశించారు. నివేదిక తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

ఉపాధి పనులు గుర్తించాలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కూలీ లకు చేతి నిండా పని ఉండేలా ప్రణాళిక రూపొందించాలని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు. కానూరులో ఉపాధి హామీ పనుల గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీ శ్రీహరి, ఫీల్డ్‌అసిస్టెంట్ సుబ్బయ్యనాయుడు, పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోపు వెంకటరమణ పాల్గొన్నారు. **అవని గడ్డ రూరల్ :** పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ కుమార్ అధ్యక్షతన ఉపాధి పనుల గ్రామసభ జరిగింది. టెక్నికల్ అసిస్టెంట్ కోటేశ్వ రావు చేపట్టాల్సిన పనులను వివరించారు. ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కృష్ణావర్సిటీ స్థలం సర్వే

గూడూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : గూడూరులో కృష్ణా యూనివర్సిటీ భూమిని గురువారం సర్వే చేశారు. 'రియల్ మాయ' పేరిట ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందిం చిన యూనివర్సిటీ సిబ్బంది రెవెన్యూ అధికారులతో గూడూరులో వర్సిటీ భూమి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసుకున్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ఘంటసాల : జడ్పీ మాజీ చైర్మన్ కడవల నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా మల్లంపల్లిలో రవిప్రకాష్ సిరికాన్సాంధ్ర సంజీవని వైద్యా లయం (కూచిపూడి) ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ ఎ.అర్.కె.శివప్రసాద్, డాక్టర్ లిఖిత్, డాక్టర్ శ్వేత, డాక్టర్ పవన్‌శాస్త్రి 186 మందికి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. డొక్కు గోపాలకృష్ణ - పద్మావతి, మేనేజర్ నిమ్మగడ్డ సత్యప్రకాష్, తాతా తిరుగణేష్, రోటరీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.